ఆయుర్వేద ఇంజెక్షన్లు
అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రెస్ వారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
The Apollo Pharmaceutical Works Ltd.,
Pratapganj, Baroda.

ఆంధ్రపత్రిక

శ్రీ వి. శ్రీనివాస అయ్యంగారుగారి
ఆదిత్యాగదాయుర్వేదయం
1 సంపుటము
అక్షరములతో కీర్తనలు, స్వరములు సహా ఇచ్చిన రు. 8/-లు మాత్రమే.
అమ్మకమునకు సిద్ధముగా నున్నది.
ఎం. ఆది అండ్ కంపెనీ,
బుక్ సెల్లర్స్,
11-286, ఎర్రగడ్డ, మద్రాసు.

320527

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol. 34 No. 227 MONDAY 8th DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"కాశ్మీర్‌లో శత్రుసంహారం పూర్తి అయేవరకు పోరాడి తీరవలసిందే"

పాకిస్థాన్‌నుంచి వచ్చిన హిందువులు సిక్కులు స్వగృహాలకు పోయేటంతవరకు నిద్రపోనని

శ్రీమతి సరోజినీ నాయుడు
యు. పి. రాష్ట్రానికి శాశ్వత గవర్నర్

న్యూఢిల్లీ, డిసెంబరు 6: ప్రభుత్వ భవనంనుండి నేటిరాత్రి ఈప్రకటన వెలువడింది "యు. పి. రాష్ట్ర గవర్నర్ పదవికి ఎంచుకోబడిన డా॥ బి. సి. రాయ్ గారు ఆపదవిని స్వీకరించడానికి తమ అశక్తతను వెల్లడించారు. ప్రభుత్వ సలహాను పురస్కరించుకొని, యు. పి. రాష్ట్రానికి శ్రీమతి సరోజినీదేవినే శాశ్వత గవర్నర్‌గా నియమించడమైనది"

గాంధీజీతో పటేల్ ప్రభృతుల గోష్ఠి

న్యూఢిల్లీ, డిసెంబరు 6: సర్దార్ పటేలు ఇవాళ సాయంత్రం గాంధీమహాత్ముణ్ణి సందర్శించారు. నెహ్రూ, విజయలక్ష్మి పండిట్ జమ్మునుంచి తిరిగిరాగానే గాంధీజీని కలుసుకున్నారు.

డా. రామ్ మనోహర్ లోహియా కూడా గాంధీజీతో సమావేశమైనారు.

భోపాల్ నవాబు ఢిల్లీప్రయాణం

భోపాల్, డిసెంబరు 6: భోపాల్ నవాబుగారు ఈ ఉదయం విమానంలో ఢిల్లీకి వెళ్లారు. అక్కడ మూడురోజులు వుండి తిరిగివస్తారు.

గాంధిజీ శపథం

న్యూఢిల్లీ, డిసెంబరు 6: "సగౌరవంగా సురక్షితంగా, ప్రతి హిందువు, ప్రతి సిఖ్కు స్వగృహాలకు వెళ్లేటంతవరకు నేను విశ్రమించను" అదేవిధంగా "పాకిస్థాన్‌కు వలసపోయిన ప్రతి ముస్లిం, యూనియన్‌లోని స్వగృహానికి మరలి రావాలని నా ఆకాంక్ష" అని మహాత్మా గాంధీ యీరోజు ప్రార్థనానంతర సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఎవరో నిన్న తనకు అందజేసిన లేఖను ఉదహరిస్తూ మహాత్మాజీ యిలాఅన్నారు. "పాకిస్థాన్ విద్రోహవర్యులపట్ల మీరు అప్రమత్తులై ఉండాలని యీ లేఖకుడు నన్ను హెచ్చరిస్తున్నాడు. దుష్కృతాలు

(4 వ పేజీ చూడుడు)

సర్వ శక్తిసామర్థ్యాలను ప్రయోగించి విజయం సాధిస్తామని నెహ్రూ

అదనపు సేనలను పంపుతామని హామీ

సంస్థాన ప్రజలంతా సమైక్యతతో శత్రుమూకలను చెండాడాలని ఉద్బోధ

జమ్మూ, డిశంబర్ 6: "కాశ్మీర్ వ్యవహారాన్ని కడకంటా నిర్వహించేందుకు మేము కృతనిశ్చయులమై యున్నాం. అంతేగాని సగంలో వదలిపెట్టి వెనుకకు మరలం. ఇంకా అదనపు సైన్యాలను పంపుతాం. మా సర్వశక్తులను సమీకరించి విజయాన్ని చేపట్టేవరకు పోరాడితీరుతాం" అని ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ యీ రోజు ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన పౌరసభలో ఉపన్యసిస్తూ, ఇండియా ప్రభుత్వ నిశ్చయాన్ని వెల్లడించారు.

దుండగుల దాడిఫలితంగా సంస్థానప్రజ లెదుర్కొనవలసివచ్చిన దుర్భర పరిస్థితిని వివరించి "దుఃఖించడాని కిది సమయం గాదని, కాశ్మీర్ ప్రజలపై తమ అభీష్టాన్ని బలవంతంగా రుద్ద ప్రయత్నించే శత్రుమూకలను తరిమివేయడానికిగాను సంస్థాన ప్రజలంతా సమైక్యతతో ముందుకు సాగాలని" నెహ్రూ ఉద్బోధించారు.



సంస్థానప్రజానీకముంతా షేక్ అబ్దుల్లా అడుగుజాడల్లో నడవాలని సలహాయిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నాడు:

"మీరంతా ఏకమై శత్రువుతో పోరాడాలి. కాశ్మీర్ భూభాగంనుంచి దుండగులను యించుమించు పూర్తిగా ఇండియన్ సైన్యాలు తుడిచిపెట్టుగలిగినప్పటికి, స్థానికప్రజల సహకారం లేకపోతే యిది సాధ్యమై యుండేదికాదు."

"స్వాతంత్ర్యం లభించినదాది, మూడు నాలుగు నెలలుగా ఇండియాలో కొన్ని ప్రాంతాలలో సంతాపకరమైన భ్రాతృకలహాలు జరిగిఉండకపోతే, ప్రపంచ రాజకీయరంగంలో, యిప్పటికి చాలా ప్రముఖమైన భూమికనే నిర్వహించి ఉండగలిగేది. ఏమైనప్పటికి, యీ అగ్నిపరీక్షల నుండి జయప్రదంగా బయటపడి, ఇండియా ప్రపంచశాంతి అభ్యుదయముల విషయంలో ప్రముఖశక్తిగా తీయారవగలదు మతకలహాలను ప్రజ్వలింపచేయ ప్రయత్నించే దుష్టశక్తులతో పోరాడడం మా లంగా దేశం మరింత బలీయమైనది. ఘోర దుస్థితికి గురియైనప్పటికి, సంస్థానం విశాల భూభాగంలో విపరీతనష్టం సంభవించినప్పటికి కాశ్మీర్ ప్రజలు, స్వశక్తిని ధైర్యాన్ని ప్రదర్శించి, వీరకిశోరాలవలె కాశ్మీర్‌లోనే జీవించదలచామని ప్రపంచానికి రుజువుపర్చుకున్నారు.

40 లక్షల కాశ్మీర్ ప్రజానీకం తరపున షేక్ అబ్దుల్లా పండిట్ నెహ్రూకు స్వాగతమిచ్చాడు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్, గోపాల స్వామి అయ్యంగార్, హెచ్. ఆర్. ఎ. అయ్యంగార్, యింకా తన సిబ్బందిలోని కొందరితోటి కలసి, పండిట్ నెహ్రూ యీ ఉదయం 10 గంటలకు జమ్మూకు వచ్చాడు. కాశ్మీర్ మహారాజా, షేక్ అబ్దుల్లాజి సులాంమహమ్మద్, మేజర్ జనరల్ కల్వంత్ సింగ్‌గారలు, విమానాశ్రయంవద్ద పండిట్ నెహ్రూకు స్వాగతమిచ్చారు. కాశ్మీర్ ప్రజానీక యిచ్చిన స్వాగత చిహ్నాలన్ని స్వీకరించిన తరువాత, ప్రధాన సైనిక కార్యాలయానికి నెహ్రూ మోటారులో వెళ్లాడు. అక్కడ సైనికోద్యోగుల సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సాయంత్రం పండిట్ నెహ్రూ ఢిల్లీకి మరలివచ్చాడు.

అబ్దుల్లా ఉద్బోధ

"మహోన్నత ప్రణాళికల కోసం మన యీ యుద్ధాన్ని సాగిస్తున్నాం. దేశంలో ఘోరవినాశానికి కారణమైన ద్విజాతి సిద్ధాంతాన్ని సమసిపుట్టించగల పరిస్కార

(4 వ పేజీ చూడుడు)

"నైసర్గిక సంపదను రక్షించండి"
అమెరికన్లకు ప్రెసిడెంటు ట్రూమెను ఉద్బోధ

ఎవర్‌గ్లేడ్సు సిటీ (ఫ్లోరిడా), డిసెంబరు 6: "అమెరికా స్వతంత్ర ప్రజల ఆవాసముగా నుండవలసిన యెడల ప్రకృతి సంపదను రక్షించి పోషించుట అత్యావశ్యకము" అని ప్రెసిడెంటు ట్రూమెను నేడు ఎవర్‌గ్లేడ్సు నేషనల్ పార్కును ప్రారంభించుచు ప్రకటించెను. ప్రకృతి సంపదను వ్యర్థముచేసిన దేశముల నూర్గము నవలంబించే యెడల ఫలితములు చాలా అనర్థదాయకముగా నుండునని ఆయన చెప్పెను.

గూడ్సు బండిలో ఆయుధాలు

థూన్సీ, డిసెంబరు 5: భోపాలుకు పట్టుబడ్డ ఒక గూడ్సు బండిలో యుద్ధసామగ్రిచాటున తుపాకులు, తోటాలు, ఈటెలు, తుపాకినుండు, పెట్రోలు బాంబులకు పట్టుబడినవి.

రష్యా అధికారులతో పెర్షియా రాయబారి సమాలోచనలు

మాస్కో, డిసెంబరు 6: సోవియట్ ప్రెసిడియమ్ అధ్యక్షుడు ఎమ్. నికొలాయ్ స్వ్వెర్నిక్‌ను పెర్షియా రాయబారి హుమాయ్ రాయా నేడు కలుసుకున్నాడు.

పాలస్తీనాలో అంతర్యుద్ధం నానాటికి ప్రబలమవుతున్నది

"ధర్మయుద్ధా"నికి ప్రపంచ ఆరబ్బులసన్నాహాలు

లండను, డిశంబరు 6: పాలస్తీనాలో యూదు, అరబ్బు వర్గాలమధ్య రేగిన అంతర్యుద్ధం అంతకంతకూ ప్రబలమయే సూచనలు కనబడుతున్నవి. యూదురహస్యదళం ఇర్గున్ జ్వాయ్ రంగంలోకిదిగి అబూశాక్ అనే అరబ్ గ్రామాన్ని నాశనంచేసినట్లు వార్తవచ్చింది. జీహాద్‌కొరకు ఆరబ్బులంతా సిద్ధంగావున్నారనీ, అంతా కలసి హద్దులుదాటి సిరియాలోని అరబ్ సైన్యంలో చేరాలనీ, అరబ్‌రహస్య సంస్థ ప్రకటించింది. "విప్లవనాదం" అనేపేరుతో ఒక అరబ్‌రహస్య లేడియోస్టేషన్ అప్పుడే పాలస్తీనాలో పనిని మొదలుపెట్టింది.

దేశమంతటా చెదురుమదురుగా చిన్న ఎత్తున కొట్టుకొనటం సాగుతూనేవున్నది. ఏదేనాలో పరిస్థితి బ్రిటిషుసైనిక, సైనికదళాలు అదుపులోకి తీసుకొనివచ్చినవి. అరబ్‌లీగు కార్యదర్శి కైరోలో సోమవారంనాడో, బుధవారంనాడో సమావేశం కాబోతున్నది.

లండన్‌లోని ఈజిప్టు విద్యార్థులు సమావేశమై పాలస్తీనాను విభజించినందుకు సమ్మతినీ, అమెరికానూ చాలాతీవ్రంగా విమర్శించారు. అమెరికా మొదలైన దేశాలనుండి ఆర్థిక అండలను అమలు జరపాలని వీరు అన్నారు. మధ్యప్రాచ్యంలోని (అరబ్ దేశాలే) నూనెగనులను దృష్టిలో పెట్టుకుని వీరీమాటలు అన్నారని తెలుస్తున్నది.

పాలస్తీనా విభజనపథకం అమలు జరిపేటందుకు ఏయేదేశాలు ఎంతసైన్యాన్ని పంపగలవో అమెరికా తరచి అడుగుతున్నట్లు లేక్‌సక్సెస్‌నుండి తెలుస్తున్నది. చైనాను 2 లేక 3 వేల సైనికులను పంపమని అడిగినట్లూ, చైనా ఇంకాసమాధానం ఇవ్వనట్లూ తెలుస్తున్నది.

కేంద్రశాసనసభలో బిల్లులు

న్యూఢిల్లీ, డిశంబరు 6: ప్రస్తుతం అమల్లో నున్నటువంటి 75 శాసనాలనూ, వైస్రాయిబు లోగడ జారీచేసిన 59 ఆర్డినెన్సులనూ 'ఇండియన్ స్టాట్యూట్‌బుక్' నుండి తొలగించేందుకు న్యాయశాఖా మంత్రి డా॥ అంబేద్కర్ ప్రతిపాదించిన బిల్లు ఆమోదించబడ్డది.

భాభాగారి తరఫున ప్రస్తుతం వాణిజ్య మంత్రిగా వ్యవహరిస్తున్న గాడ్గిల్‌గారు 1934 సం॥పు ఇండియన్ టారిఫ్ ఆక్టును సవరించటానికి ఒక బిల్లును ప్రతిపాదించాడు. పళ్లను నిలవచేయటం, కర్రలు మొదలైనవాటికి సానపట్టటం, మొదలైన పరిశ్రమలకు ఈ సవరణద్వారా రక్షణ వస్తుంది.

కల్లోల ప్రాంతాల్లో సైన్యాధికారులకు కొన్ని ప్రత్యేక అధికారాలు ఇస్తూ, వైస్రాయి ఇదివరలో ఒక ఆర్డినెన్సు జారీచేశాడు. ఈ ఆర్డినెన్సును శాసనంగా మార్చేందుకు రక్షణశాఖామంత్రి ఒకబిల్లును ప్రతిపాదించాడు. అత్యవసరసమయాల్లో సైన్యశాఖ విధులను నిర్వర్తిస్తూవున్న 1947 సం॥పు సైనికులవిధుల శాసనానికి సవరణలను కూడా ఆయన ఒక బిల్లుద్వారా ప్రతిపాదించాడు.

"బ్రిటిష్ సామ్రాజ్య చరిత్రలో ఎన్నడూ ఇంతటి దారుణ హత్యాకాండ జరిగియుండలేదు"

భారతదేశస్థితి: కార్మికప్రభుత్వంపై చర్చిల్ విసుర్లు

మాంచెస్టర్, డిశంబరు 6: దుర్భర పరిస్థితుల్లో, పాలస్తీనాలో ఉంచిన సైన్యంలో సగభాగమైనా ఇండియాలో ఉంచి ఉన్నట్లయితే, బ్రిటిష్ ప్రభుత్వంనుండి అధికారము లాగ్యత యాదృచ్ఛికక్రమంగా, సాఫీగా భారతీయులపరమై ఉండేది. దాదాపు 2½ లక్షలమంది హిందువులను ముస్లింలను బలిగొన్న ఘోరహత్యాకాండ అనివార్యమయి ఉండేది. బ్రిటిష్ సామ్రాజ్య చరిత్రలో ఎన్నడూ యింతటి దారుణ హత్యాకాండ జరగలేదు" అని బ్రిటిష్ ప్రభుత్వ మాజీ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ 6 వేల మంది కన్సర్వేటివ్‌లు పాల్గొన్న సభలో ఉపన్యసిస్తూ అన్నాడు.

జపాన్ జర్మనీల సంయోగాత్రులను బలికాపంజా కాపాడుకోడమేగాక, ఇండియా ఈజిప్టులకు అమెరికానుంచి తెచ్చిన ఆయుధాలనుండి దన్ను చెల్లిస్తున్నారని లేబర్ ప్రభుత్వాన్ని చర్చిల్ నిందించాడు.

ప్రకటన

ఇటీవల మేము బెజవాడ, రాజమండ్రి, ఏలూర్లలో డిపోలు స్థాపించి ఆ ప్రదేశాలలో ఈక్రింది వారిని మా ఏజెంట్లుగా నియమించినాము.

బెజవాడ: మెసర్స్ లక్ష్మి ట్రేడింగ్ కంపెనీ.
రాజమండ్రి: శ్రీ అద్దేపల్లి మృత్యుంజయుడు.
ఏలూరు: మెసర్స్ కె. వి. శోభనాచలరావు & ఎన్. రామకృష్ణరావు.

ది గోపాల్ గ్లాస్ వర్క్స్, లిమిటెడ్,
సీసాలు (మెషిన్ మేడ్) చిమ్నీల ఉత్పత్తిదారులు
ఆఫీసు: 13/96, లక్ష్మీవారపేట, రాజమండ్రి.
ఫ్యాక్టరీ: అనపర్తి. ఎం. ఎస్. ఎం. రైల్వే.

మీ వృత్తిలో మీ మనస్సును కేంద్రీకరించుము, మీ తొందరలను మేము తొలగింపుము.
జీనరల్
అపవర్తనీయము డ్రైబ్యాటరీలు

మా
స్టాకు విడుదల
అమ్మకము
కొన్ని ప్రత్యేక ధరలు:

★ బెనారెస్ శుద్ధసిల్కు చీరలు 6 x 11	ఒక్కొకటి	రు.	18-15-0
★ బెంగాల్ ప్రింటెడ్ సిల్కు చీరలు 6 x 11	,, ,,	రు.	33-12-0
★ అమెరికన్ ప్రింటెడ్ జార్జెట్ 45"	x జం 1-½	రు.	5-15-0
★ అమెరికన్ ప్రింటెడ్ పాంటాంగ్ సిల్కు 42"	,, ,,	రు.	4-15-0
★ పురుషుల స్పోర్ట్సు ట్వీడ్సు 54"	,, ,,	రు.	5-15-0

ప్రత్యేక తగ్గింపులు:

బెనారెస్ చీరలు, రెడిమేడ్ బ్లౌసులు, ,, పిల్లల ఫ్రాకులు, ,, మగపిల్లల సూట్లు వగైరా. — 33⅓%

బెంగాల్ & బెంగుళూరు చీరలు, ఇంగ్లీష్ అండ్ స్విస్ సిల్కులు, ప్రింటెడ్ & సాదా లినెన్‌లు, వులెన్ & సిల్కు సూటింగులు — 25%

త్వరగావచ్చి మంచివాటిని ఏరుకొనండి

బెనారెస్ శారీ మ్యూజియం
స్త్రీపురుషుల దుస్తులు తయారుచేయువారు
191, మౌంట్ రోడ్, అంజుమన్ ప్రక్కన, మద్రాసు 2.
ఫోన్: 85555. గ్రామ్సు: "FASHION"

ఉభయ ప్రభుత్వాల యత్నాలు

లాహోరు, డిసెంబరు 6: మత కలహాలలో అపహరింపబడ్డ స్త్రీలను ఉద్ధరించటానికి ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు కలిసి ఒక సంయుక్త సంస్థను నిర్మించాలని, పాకిస్తాన్ కాంతికుల శాఖామంత్రి ఘజ్నఫరలీఖాన్ ఈ వేళ సూచించారు. ఈ సూచన ఉభయ అధినివేశాల సంయుక్త సమావేశంలో చేయబడ్డది.

"ఈ సంయుక్త సంస్థ చాలా సమర్థత కలిగి, తూర్పు, పడమర పంజాబు జిల్లాలన్నిటిలోనూ, అవసరమైన ఇతర ప్రాంతాల్లోనూ, స్వదేశ సంస్థానాల్లోనూ పని చేయకలిగినంత పెద్దదై ఉండాలి. కల్లోలాలవల్ల ధన ప్రాణనష్టాలు ఎన్ని జరిగినవో మీ కందరకూ తెలుసు. నేను వాటిని వివరించను. కాని మానవనష్టం మాత్రం చాల ఘోరమైనది.

ప్రజలు చనిపోయిన కుటుంబాలను, పోయిన ఆస్తులను అయిన మరవగలరు కాని, అపహృతులై, తమ మాన ధనాన్ని కోల్పోయిన స్త్రీ జనాన్నిమాత్రం ఎన్నటికీ మరవలేరు. ఈ అపరాధాన్ని వారెన్నటికీ క్షమించరు. కాబట్టి అపహృతస్త్రీల ఉద్ధరణ అనేది కేవలం దయాధర్మాలనుపట్టి కాక, ఉభయదేశాల భవిష్యత్సుఖ సంబంధాల దృష్టితోనూ చేయక తప్పదు. సంస్థానాల్లో జరిగిన ఘోరాలు ఇంకెక్కడా జరగలేదు. అక్కడ లేగినచర్య శీఘ్రమే తీసుకొని, అనాథ స్త్రీలను ఉద్ధరించాలి. ఈ సంయుక్తసంస్థలో అన్నిపక్షాల ప్రతినిధులు ఉండాలి. దానితో ఉభయప్రభుత్వాలూ పూర్తిగా సహకరించాలి."

సమావేశంలో పాల్గొన్న ఇండియా కాంతికులశాఖామంత్రి కె. సి. నియోగిగారు ఈ ప్రతిపాదనను అంగీకరించారు. అపహరింపబడ్డస్త్రీలు తమని అపహరించిన వారిదగ్గిర ఉండకోరితే, అంగీకరించాలా అనే ప్రశ్న వచ్చింది. కాని సమావేశంలో పాల్గొన్న మృదులాబెహాయ్, వీగంలియా కతాలీఖాన్‌గార్లు, అస్త్రీలకు మనస్థయిర్యము తెప్పిపోయివుంటుంది. కాబట్టివారిని అడగకుండానే వారి కుటుంబాలకు చేర్చాలని నిర్ణయించారు.

సమావేశంలోపశ్చిమపంజాబులీగునాయకుడూ, ప్రధానీ, ప్రాంతీయసేనానులూ. సర్దార్ బల్వంత్‌సింగ్ చాలామంది ప్రముఖ స్త్రీలూ పాల్గొన్నారు.

పశ్చిమ పంజాబునుంచి శరణార్థుల ఖాళీ

అమృత్సర్, డిసెంబరు 6: అమృత్సర్‌లోని మిలిటరీ కార్యాలయం నేటిరాత్రి ఈ ప్రకటన చేసింది:- పశ్చిమ పంజాబునుండి ముస్లిమేతర కాందిశీకులను చాలమటుకు అందరిని నిర్ణీత వ్యవధిలోగా ఖాళీచేయడమైనది. డేరాఘాజీఖాన్, ముజఫర్‌గడ్ జిల్లాలలోంచి శరణార్థులు నిశ్శేషంగా ఖాళీచేయబడినారు. అక్కడ్డక్కడ మారుమూల ప్రదేశాలలో ఇంకా దాదాపు 50 వేలమంది శరణార్థులు చికిర్ణమైయున్నారు. వీరినికూడా వారంరోజులలోగా ఇండియాకు చేరవేయడం అవుతుంది. పశ్చిమ పంజాబులోని అనేక ప్రాంతాలలో కొండజాతి ప్రజలు విచ్చలవిడిగా తిరుగుతూ మన సేనలను పలువిధాల చికాకు పరుస్తున్నారు. కార్యక్రమం ఇందువల్ల అనుకున్నంత వడిగా సాగకపోవచ్చును."

తూర్పు పంజాబు పరిస్థితి

జలంధర్, డిసెంబరు 5: నవంబరు 30 వ తేదీన ఒక్క కర్నాల్‌లో తప్ప తూర్పు పంజాబులో యెక్కడా అల్లర్లు జరగలేదని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఆ రోజున ముస్లింలు కొందరు సంగ్రూర్ గ్రామంలోని హిందువులమీద దాడిజరిపారు. నవంబరు 29 న సాయుధ ముస్లింలు రోరన్‌వాలా పల్లె పొలిమేరలలో గూడ్సుకాపలా వాళ్లపై దాడిచేసి 5 గేదలను తోలుకుపోయినారు. డిసెంబరు 2 వ తేదీన రాత్రిలో గూడ్సు కాపలపై ముస్లింలు కాల్పులు జరిపారు. ఆ రోజునే, పోగోవాల్ గ్రామానికి చెందిన స్త్రీలు పొలాలలో పనిచేస్తూ ఉండగా కొందరు ముస్లిందుండగులు సైనికులను వెంటబెట్టుకొని వచ్చి రైఫిళ్లతో వారిపై కాల్పులు జరిపారు.

శరణార్థి శిబిరాలలో మౌంట్‌బాటెన్‌పతి పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6: గడచినకొలది రోజులుగా మౌంట్‌బాటెన్‌పతి శ్రీమతి మృదులాసారాభాయిని వెంటబెట్టుకొని గుర్గాం, హిస్సార్, కోహాట్ జిల్లాలలోని కాందిశీక శిబిరాలను, ఇండియానుంచి పాకిస్తానుకు పాకిస్తానునుంచి ఇండియాకూ యాతాయాతం చేస్తున్న కరణార్థి సహాయ శిబిరాలను సందర్శించింది.

స్వామిజీ ఆదివారం విమానములో ఢిల్లీకి పయనమై వెళ్లారు. హైదరాబాదు విమానాశ్రయమందు పైలాం ప్రభుత్వ ప్రతినిధులుపచ్చి స్వామిజీతో సంభాషించారు.

భారతదేశ స్వాతంత్ర్యసంపాదన చరిత్రలో సాటిలేని సంఘటన

గాంధిజీకి పాశ్చాత్య అహింసాప్రియుల లేఖ

అహమ్మదాబాదు, డిసెంబరు 7: "నిరుత్సాహపడకండి!" అన్న శీర్షికను హరిజనులో, గాంధీజీకి వచ్చిన ఒక లేఖ నేడు ప్రచురించబడినది.

ఆగస్టు 27వ తేదీన ఎడ్మండ్ ప్రివాట్స్ సతి గాంధీజీకి వ్రాసిన లేఖ:—

"భారతదేశంలో ఇటీవల జరిగిన మహా సంఘటనలు మిమ్ము ఎంత ఉద్వేజ పరిచిందీ, మీరు తెలియజేసి మమ్ము సమాశ్వాసపరచాలని నేను కోరుతున్నాను. మీ హృదయంలో సంతోషంతో బాటు నేడు దుఃఖం కూడా పెనగొని ఉన్నదని మేము ఎరుగుదుము; కాని బాపూజీ మీరు నిరాశ చెందవద్దు. శత్రువుయొక్క ఒక్కరక్తపు బొట్టు అయినా చిందించకుండా, భారతదేశం విప్లవం సాగించి విజయాన్ని చేపట్టింది. పాశ్చాత్యులమైన మాకు ఈ మహాసంఘటన వల్ల నేర్చుకోవలసిన నీతి అమూల్యమైనది; చరిత్రలో ఇది సాటిలేని అపూర్వసంఘటన.

భయంకరమైన మారణకాండలోంచి ఇప్పుడే చేతులు తుడుచుకొని పైటపడ్డ పాశ్చాత్యులకు, భారతదేశంలో అవతరించిన స్వాతంత్ర్యభానూదయం దివ్య తేజస్సుతో ఎంతో కాంతిమంతంగా గోచరిస్తుంటే మీరు ఊహించగలేరా? భారతదేశ స్వాతంత్ర్యోద్యమోపాయంవల్ల మాహృదయాలలో జల్లిపరిచిన ఆనందోత్సాహాలు మీ దుఃఖాన్ని ఉపశమింపజేయుగాక! ప్రపంచయుద్ధాల్లో నాగరకతను వినాశమునుండి సంరక్షించడానికి అహింసయే సాధనోపాయమని, మీరు నమ్మించారు, మీరు ప్రసాదించిన ఈ పవిత్ర సందేశానికి పాశ్చాత్య ప్రపంచం అర్హం కాగలదని ఆశిస్తున్నాను. దౌర్బల్యానికి అహింసకూ ఉన్న వ్యత్యాసాన్ని ప్రబలించాకా సరిగా గ్రహించలేదనే నా ఉద్దేశ్యం. మనుష్యునికి ఆత్మవంచన చేసుకోవడం అభ్యాసం. తరుచుగా అహింస అనే పేరుతో దౌర్బల్యాన్ని కప్పిపుచ్చుకోవడం జరుగుతున్నది." ఈ ఉత్తరానికి గాంధీజీ ఇలా సమాధానం ఇచ్చారు.

దౌర్బల్యానికీ అహింసకూఉన్న మూలభేదాన్ని మీరు గుర్తించారు. ఏసుక్రీస్తు ప్రదర్శించిన అపార నిర్భయశక్తి దౌర్బల్య జనితమైనదని యూరప్ గురభిప్రాయపడ్డది. కాని ఏసుక్రీస్తు జీవితంలో నాకు ఎక్కడా లవలేశమైన దౌర్బల్య చిహ్నం కనిపించలేదు. పాశ్చాత్య ప్రపంచం తాను చేసిన ఈ పొరపాటుకు ఫలం అనుభవించింది. పూర్వ చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగనంతటి దారుణమైన ఘోర యుద్ధాలకు క్రైస్తవప్రపంచం దారి తీసింది. అహింసాత్మకమైన నిరోధానికి దౌర్బల్యానికిగల మూలభేదాన్ని గమనించలేక మేమూ పొరపాటుచేశాము. ఈనాడు దాని ప్రతిఫలం అనుభవిస్తున్నాము. నేడు దేశంలో జరుగుతున్న మారణహోమం త్వరలోనే పరిసమాప్తం కాగలదనీ, రక్తప్రవాహం అనతికాలంలోనే తీసిపోగలదనీ నేను ఆశిస్తున్నాను. అయితే ఇది కేవలం ఆశామాత్రమే కావచ్చును.

ప్రజలకు ఈ నాడు సైనికశక్తికేమే అలవాటైనదైనము అయినది. రెండు తరాలుగా నెత్తిన నోరుపెట్టుకొని సైనిక వ్యయాన్ని తగ్గించుకోలనిదని ఆందోళన చేస్తూ వచ్చిన మా రాజకీయవేత్తలు నేడు, తాము అధికారంలోకి రాగానే, సైనిక వ్యయాన్ని అధికతరంచేశారు. శాసన సభలలో దీనిని గర్హిస్తూ ఒక్కడు అయినా ఎలుగెత్తి మాట్లాడలేదు. పాశ్చాత్యదేశాలను తుచ్ఛ విషయాలలో అనుకరించడానికి ప్రియపడే మేము ఈ మృత్యు తాండవంలోంచి బైటపడగలమనీ, దీర్ఘకాలం అహింసా సాధన చేసిన భారతదేశం తన నైతిక ఔన్నత్యానికి అర్హమైనస్థానం అనతికాలంలోనే ఆక్రమించగలదనీ నాకు ఉన్న ఆశమాత్రం ఇప్పటికీ సన్నగిల్లలేదు."

భారతదేశపు బియ్యం పంట

నూటికి 6 దంతులు పెరుగుదల

కలకత్తా, డిసెంబరు 6: 1947 సం॥ మున భారతదేశములో బియ్యపు పంట 2,81,41,000 టన్నుల రుద్రమైన బియ్యముగా నుండవలని కమర్షియల్ ఇంటెలిజెన్సు అండ్ స్టాటిస్టిక్సు డిపార్టుమెంటు వారి అంత్య అంచనాలద్వారా తెలియుచున్నది. 1945-46 సం॥పు పంటకంటె యిది 100 కి 6 వంతులు హెచ్చు. 1945-46 సం॥లో 2,65,72,000 టన్నులు పండియుండెను. బియ్యపు సాగుక్రింద వచ్చిన భూమి 100 కి 1 పంతు పెరిగినది. అనగా 8,07,33,000 ఎకరములకు 8,18,10,000 ఎకరములకు పెరిగినది. (అ. ప్రె.)

శరణాగతులైన వైద్యులకు గాంధీజీ సలహా

అహమదాబాదు, డిసెం 7: "సదుపయోగము"అన్న శీర్షికను గాంధీజీ నేడు హరిజనులో ఇలావ్రాశారు:—

శరణార్థులు పడుతున్న బాధలు ప్రత్యక్షంగా చూచిన ఒకఆయన నాకు ఈ ఉత్తరం వ్రాశారు. "శరణార్థులు చెబుతున్న విషాదగాథలు హృదయవిదారకంగా ఉన్నవి. కొన్ని వారాలక్రితం విశ్వర్య సౌభాగ్యాలతో తులతూగుతున్న ధనాఢ్యులు అనేకమంది నేడు పూటకు తికాణా లేని బికారులుగా తయారైనారు.

అనేకమందికి చేతిలో గుడ్డిగవ్వలేదు. అనుసరించడానికి వృత్తిలేదు. అయితే శరణార్థుల దుస్థితియెడ ఎంత సానుభూతి ఉన్నప్పటికీ, వారు వలసినంతగా స్వయం సహాయం చేసుకోడం లేదన్నమాట వాస్తవం. ఈ ఔదాసీన్యంవల్ల వారిబాధలు తీవ్రతరం అవుతున్నవి. నిన్న మొన్నటి దాకా పాకిస్తాన్ ప్రాంతంలో వైద్యులుగా అపారమైన ధనార్జన చేసుకుంటూ వైభవంగా జీవితాలు నడుపుతున్న డాక్టర్లు హుకుంలు అనేకమంది మందులు మాకులు మూటలుల్లె పాకిస్తానులో విడిచిపెట్టి పై బట్టలతో ఇండియాకు పారిపోయి రావలసివచ్చింది. ప్రభుత్వోద్యోగులుగా పనిచేస్తూ పాకిస్తాన్ నుంచి పారిపోయి వచ్చినవారు తమ్ము ఇండియా ప్రభుత్వం కాలువులోకి తీసుకోవాలని కోరుతున్నారు. మిగతవారు తాము తిరిగి వైద్యవృత్తి అవలంబించడానికి వీలుగా పట్టణాలలో నివాససౌకర్యం చూపించవలసిందని కోరుతున్నారు. నివాససౌకర్యం లభించని వైద్యులు తమకు ప్రతుత్వంవల్ల అన్యాయం జరిగిందని బాధపడుతున్నారు. ఇలా కష్టాలపాలౌతున్న వైద్యులకు మీరుఏదైనా సలహా ఇచ్చి దోవచూపించవలసిందని కోరుతున్నాను."

దానికి గాంధీజీ ఇలా సమాధానం ఇచ్చాడు:—"ప్రతిళాఖలోనూ మనదేశానికి ప్రజలసేవ అవసరం. చిన్నచిన్న గ్రామాలలో స్థిరనివాసం ఏర్పరుచుకొని, ప్రజలకు ఆరోగ్యనియమాలను నేర్పుతూ, ఆపర్యాప్తాయమైన జీవితాలకు గడప సెంచిన వైద్యులకుపనికి ఏనాడూ కొరతఉండదు. అదీగాక ప్రభుత్వం తన గ్రామపునరుద్ధరణ కార్యక్రమాన్ని నిజంగానే ఆచరణలో గనక పెట్టదలచుకుంటే, పాకిస్తాన్ నుంచి శరణాగతులై వచ్చిన యావన్మంది వైద్యులను తక్షణమే సూటిగా కాలువులోకి తీసుకోవచ్చును. పట్టణ సౌకర్యాలకు అలవాటు పడినందున వైద్యులు గ్రామాలకు వెళ్లలేక పోతున్నారు; కాని గ్రామాలలో స్థిరనివాసం కల్పించుకున్నవారికి జీవనానికి ఏమాత్రమూ లోపం ఉండదు. వైద్యులు గ్రామనివాసానికి అంగీకరిస్తేనే ఈ ప్రస్తుత దురవస్థ తొలగిపోతుంది.

వైద్యులు, హకీములు, బాంకర్లు, వర్తకులు వ్యాపారస్థులు శిబిరాలలో సాధారణ పేద ప్రజానీకంతో కలిసిపోయి దుఃఖసుఖాలు పంచుకుంటూ, ఇతరుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడే పరాధీనుల వలెగాక, స్వయం సహాయం చేసుకోగల స్వతంత్రులవలె ఆదర్శప్రాయంగా వ్యవహరించగలరని ఆశిస్తున్నాను. ఈ విధంగా నిస్స్వార్థమైన సమిష్టి జీవితం సాగించడం అలవరుచుకున్న తరువాత, ఈ వైద్యులందరూ పల్లె పట్టులకు పోయిగాని లేదా పట్టణాలలోనే ఉండిగాని తమ పరిసరాల మీద తమ సాన్నిధ్యమురుయొక్క ప్రభావాన్నీ, తమ జీవిత కుసుమముయొక్క సువాసననూ నాలుగువైపులా ప్రసరింపజేయగలరని విశ్వసిస్తున్నాను."

జాతీయత: మతము

'హరిజన్'లో గాంధిజీ వ్యాసం

అహమ్మదాబాదు, డిసెంబరు 7: 'హల్చుల్‌కు వీలులేదు' అను శీర్షికను గాంధి మహాత్ముడు నేడు హరిజన పత్రికలో యిట్లు వ్రాయుచున్నాడు:—"జాతీయత, మతము అనువాటిలో జాతీయతయొక్క నడుమ అభిప్రాయము తరుచుగా కలిపివేయబడుచున్నది. ఈ అభిప్రాయమును మీరు అంగీకరించుచున్నారా?" అని పెన్నూ ఒక మిత్రుడు నన్నడిగెను. 'ఈ రెండు పరస్పరపదములు కావు. భిన్నరూపములైనవి. వానిని పోల్చుటకు వీలులేదు' అని నేను చెప్పితిని. వాని వాని స్థానములలో నున్నయెడల అవి సమానములు. తన మతమును, తన జాతీయమును గౌరవించని అమాయకుడైనవిగా తలచుటలేదు ఒక జాతీయుడు మరియొకదానిని విడనాడజాలడు. రెండును అతనికి సమానముగా ప్రియములు. ప్రభువుకు చెల్లించదగిన దానిని అతడు ప్రభువుకు చెల్లించును. భగవంతుని కర్పణచేయదగినదానిని భగవంతుని కర్పణచేయును. ప్రభువు తన హద్దులను దాటిపోయిన యెడల భగవత్భక్తుడగువాడు ఆప్రభువును వదలి మరియొక ప్రభువు యెడల విసయవిధేయతలు ప్రకటింపడు. ఈదురాక్రమణ నెట్లెదుర్కొనవలెనో అతనికి తెలిసియుండును. ఈ చిక్కు అవృత్తమగుటల్లనే సత్యాగ్రహమార్గ విశ్వసించినది.

మనకుటుంబాలను సంబంధించిన ఒక ఉదాహరణ నిచ్చెదము. నాకు తల్లి, భార్య, కుమారుడు సంతరనుకొనుడు. వారివారి స్థానములలో ముగ్గురు నాకు సమానముగా ప్రేమాస్పదులై యుండియుండెదరు. తన భార్య కొరకు మనుషుడు తనతల్లిని, కుమారుడ్డును విరోధముతో కలిగియున్నాడని తలచుట ప్రాకృతులుచేయు పొరబాటు. తన తల్లి కొరకుకుమారుడు భార్యను విడనాడి పోవుటకు అతడు భార్యను విడనాడి పోవుటకు పూనుకుంటే, వీరిలో నే ఒక్కరికీ సుఖము కలదు సర్దుగాను జాటిపోయే దౌలు కలిగినవారుగా మన్య సమత్వాను నేర్పుగలవారుగ సత్యాగ్రహ సిద్ధాంతము అలవరుచుకొనవలెను." (అ. ప్రె.)

ప్రయత్నం

అన్నివర్ణములవారు తీవ్ర నిరసన

హైదరాబాదు, డిసెంబరు 6: హైదరాబాదునందలి ప్రజాహితసంస్థలను, సంఘములను పెక్కుకు మిశ్రమిగా నిన్న సమావేశమై నిరాహంకారాత్మప్రయత్నమునకు అగ్రహము, నిరసనము వెలిబుచ్చు తీర్మానములు గావించిరి. ఈ సభకు సిక్కులు, క్రైస్తవులు, పార్సీలు, నిన్నుజాతులు మున్నగు వివిధ సంఘములవారు వివిధ రాజకీయపక్షములవారు, భారత ఇంజనీరు సంఘ హైదరాబాదు శాఖవారు ఉస్మేనియా విశ్వవిద్యాలయ విద్యార్థులు, మహిళా సంఘములవారు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను ప్రతినిధులు హాజరైరి.

నిజాము కొద్దిలో తప్పించుకొన్నందుకు సభవారు భగవంతునికి కృతజ్ఞతాపూర్వక వందనములర్పించిరి. ఆతనికిదీర్ఘాయుష్యము కోరిరి. సభవారు, నిజాముకు విధేయత ప్రకటించిరి. నిజాముకు యెట్టి అపదా రాకుండా చేయుటకును, ఆయన రాజరికమును రక్షించుటకు యెట్టి త్యాగమైనా చేయుటకును సభవారు సంసిద్ధత వెల్లడించిరి. చాలామంది నాయకులు గతరాత్రి రేడియోస్టేషనునుండి మాట్లాడుచు యిట్టి భావములనే వెల్లడించిరి.

మంత్రులు, సర్దార్లు, అధికారులు, అనధికార్లు చాలామంది నిజామున్ను కొతి రాజభవనములో సందర్శించి దైవకృపవల్ల మృత్యుముఖమునుండి తప్పించుకొన్నందుకు ఆయనను అభినందించిరి. నిజాము నిన్న మామూలుగా హైదరాబాదు ఆరామమునందలి మసీదులో ప్రార్థనలు గావించెను. నగరము శాంతముగా నున్నది. పోలీసు బందోబస్తీ హెచ్చింపబడినది.

శ్రీ దాసుమాధవరావు స్మారక స్వర్ణపతకం

లక్నో, డిసెంబరు 5: లక్నో విశ్వవిద్యాలయ వైస్ఛాన్సలర్ డాక్టరు శ్రీపంగల శేషరాంగారి సతీమణి శ్రీమతి వాణిబాయ్‌గారు, యీ విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. లో (రాజకీయశాస్త్రం) ప్రథమంగా ఉత్తీర్ణులైన విద్యార్థికి, తన తండ్రి కీ॥ శే॥ శ్రీ దాసు మాధవరావుపంతులుగారి పేరబంగారుపతకము బహూకరించుటకుగాను రు 1250 నిధిని ఏర్పరిచారు. దీన్ని నరేంద్రదేవ్-మాధవరావు స్మారకపతకం అని పిలుస్తారు. యీనెల 9 న జరుగబోవు లక్నో విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవములో మాధవరావుగారి బంగారుపతకము మొదటిసారిగా ఒక విద్యార్థికి బహూకరింపబడును. ఈ పట్టప్రదానోత్సవ సందర్భంలో గౌ॥ శ్రీమతి సరోజినీనాయుడుగారు స్నాతకోపన్యాసంచేస్తారు.

డచ్చి - ఇండోనీషియను రాయబారములు

శోమవారంనాడు ప్రారంభము

బటేవియా, డిసెంబరు 6: ఇండోనీసియను రిపబ్లిక్ ప్రతినిధులను, నెదర్లాండ్సు ప్రతినిధులను సోమవారమునాడు సమావేశమై శాంతిస్థాపన విషయమై సంభాషణలు జరిపెదరు. ఈ సభ బటేవియా నోర్బునందలి 'రెన్‌విల్లీ' అను అమెరికన్ నౌకపై జరుగును. ఈ సభకు గాను ఇండోనీసియన్ రిపబ్లిక్ ప్రధాని సరిఫుద్దీన్, ఇండోనీసియన్ రాయబార వర్గమునందలి ఇతర సభ్యులు నేడు విమానములో వచ్చిరి.

ముస్లింఇంట్లో ఆయుధాలు

ఘూన్సీ, డిసెంబరు 6: స్థానికపోలీసులకు, ఇవాళ ఒక ముస్లింయింట్లో కత్తులు కటారులు, గొడ్డళ్లు పట్టుబడినవి. స్థానిక ముస్లిం విద్యార్థిసంఘం ముస్లింలీగుతో సంబంధం తెగతెంపులుచేసుకొని విద్యార్థి కాంగ్రెసులో కలిసిపోవడానికి నిర్ణయించుకున్నది.

కలుగు అనర్థము

సి. రాజగోపాలాచారిగారిఉద్బోధ

కలకత్తా, డిసెంబరు 6: 'భారత యూనియనులో మనముండో రులయెడల సరిగా ప్రవర్తించేయెడల పాకిస్తాన్ అధినివేశములో స్థితిగతులు వానియందుతట అవే చక్కబడును. మహాత్ముడుచూచి ప్రమత్నించుచున్న ప్రతిక్రియ యిదియే. ఈ ప్రతిక్రియను అంగీకరించుటకు మహాత్ముని సహచరులకును, మిత్రులకును కష్టముగా నున్నది. కాని భారతదేశములో ప్రబలిన వ్యాధికి యిదియొక్కటే ప్రతిక్రియ యని వారు ఎప్పుడో ఒకప్పుడు తెలిసికొనెదరు' అని బెంగాల్ ముస్లిము అసోసియేషను వారి సత్కారసభలో ఉపన్యసించుచు పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ సి. రాజగోపాలాచారిగారు నుడివిరి.

మతప్రధానమగు రాజకీయములనువిసర్జింపవలెనని సత్కారసభకు వచ్చిన హిందువులను, మహమ్మదీయులను ఆయన ఉద్బోధించెను. 'మనము ఒక నూతన శకమును ఆరంభించి యున్నాము. తగవులాడుకొనుటకు వ్యవధిలేదు. మనమేమియు చేయక, కలహించుచుంటిమా స్వాతంత్ర్య మనుభవించుచున్న మనసీతి పరాధీనతలో నున్నప్పటి నీతికంటె హీనమగును. అందరము కలసి పనిచేసినగాని మన దేశము సౌభాగ్యవంతము కాదు. అందరము కలసి తినుట అందరముకలసి కూర్చుండుట అందరము కలసి ఆటలాడుట అనునవి మనము నేర్చుకొనక పోవుటవల్లనే మనము ఒండొరులతో కలహించుచున్నాము. ఇవి స్వల్పమైనవని కొందరు తలచుచున్నారు. కాని నా యభిప్రాయమిది: మనము స్వల్ప విషయములకుగా నుతగవులాడుకొనుచుండుటచే తత్స్వల్ప విషయముల ద్వారానే మనము మన విభేదములను తొలగించుకొనవలెను. ఇందులో స్త్రీలు గూడ చేరవలెను. ఈ కలహములలో యెక్కువగా నష్టపడువారు స్త్రీలే. మన అవివేకము వల్ల భారత మహిళా జనమునకు అపరిమితమైన కష్టములు వాటిల్లినవి. ఇండియా నీతి బాగుపడవలెనన్న మన మనోవైఖరి మారవలెను' అని ఆచారిగారు చెప్పిరి.

భారత యూనియను యెడల విధేయత ప్రకటించినందులకు ముస్లిములను ఆచారిగారు ప్రశంసించిరి. అందరు అన్యోన్యంగా నుండవలెనని ఉద్బోధించిరి. (అ. ప్రె.)

దక్షిణాఫ్రికా భారతీయుల భవిష్యత్ కర్తవ్యం

జొహెనెస్‌బర్గ్, డిసెంబరు 7: దక్షిణాఫ్రికా సమస్యను ఐక్యరాజ్యసమితి మరొకసంవత్సరంపాటు ఎటూ తేలకుండా వాయిదావేసింది కాబట్టి, దక్షిణాఫ్రికాలో వున్న వివిధభారతీయ సంఘాలవారూ భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించడానికి సమావేశమవుతున్నారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరివ్రాస్తున్నాడు. ఐక్యరాజ్యసమితి సమావేశంలో భారతదేశ ప్రతిపాదన నెగ్గకపోయినప్పటికి తామేమీ ఆందోళన చెందడంలేదని నెటాల్ ఇండియన్ అసోసియేషన్ ప్రకటిస్తున్నది. ట్రాన్స్‌వాల్, నెటాల్ సత్యాగ్రహసంఘాలు కూడా త్వరలోనే సమావేశమై తమ కార్యక్రమాన్ని ప్రకటించబోతున్నవి.

లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప

రాంచీ, డిసెంబరు 6: లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్. కరియప్ప నిన్న ఢిల్లీనుంచి రాంచీలో ఉన్న తన ప్రధాన కార్యాలయానికి తిరిగివచ్చాడు.

సైనికులకు రాజకీయాలతో సంబంధం లేదనీ, ప్రభుత్వ విధానాన్ని అమలు జరపడమే సైనిక ధర్మమనీ, దేశవిభజనకు పూర్వం సైన్యంలో వివిధమైన సహకార సద్భావాలు ఉండేవో అదేవిధమైన సహకార సద్భావాలు ఇక ముందుకూడా ఉండాలనీ, కరియప్ప సైనికులను సంబోధిస్తూ అన్నాడు.

అఖిల భారత ఫార్వర్డ్‌బ్లాక్ కౌన్సిల్ సమావేశం

బొంబాయి, డిసెంబరు 5: ఫార్వర్డ్ బ్లాకు అఖిలిండియా కౌన్సిలు కాశీలో డిసెంబరు 20 వ తేదీన సమావేశం అవుతుందని కార్యదర్శి ముకుందలాల్ సర్కార్ ప్రకటించాడు. ఫార్వర్డ్బ్లాకు కాంగ్రెసులో ఉంటూనే తన కార్యక్రమం సాగించుకుపోవాలా లేక, వెలుపలికివచ్చి ప్రతికూల పక్షంగా ఏర్పడాలా అన్నవిషయం ఈ సమావేశంలో చర్చకు వస్తుంది.

తూర్పు పంజాబురాజధాని

జలంధర్, డిసెంబరు 5: తూర్పుపంజాబురాజధానిని ఎక్కడ నెలకొల్పాలి అన్న విషయమై ప్రభుత్వం అభ్యర్థిస్తుయానికి రాలేదని ప్రధానమంత్రి డా॥ గోపీచంద్ భార్గవ నే పోక పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పాడు. ప్రజలదృష్టి పంచి స్వరాజ్యోద్యోగులు లంచాలు తీసుకున్నారని పక్షపాత ఫిర్యాదులను పరిశీలించడానికి ఒక కమిటీ నియమించబడిందని డా॥ భార్గవ అన్నాడు.

ఫ్రాంకోనికి మియాన్ నూరుల్లా తీర్థదానం

లాహోరు, డిసెంబరు 5: కరాచీలో డిసెంబరు 14 వ తేదీన జరుగనున్న అఖిల భారత ముస్లింలీగకౌన్సిలు సమావేశంలో ముస్లింలీగ పునర్నిర్మాణం గురించి తాము నిర్ణయించుచున్న ప్రతిక్రియ యిదియే. ఈ ప్రతిక్రియను అంగీకరించుటకు మహాత్ముని సహచరులకును, మిత్రులకును కష్టముగా నున్నది. కాని భారతదేశములో ప్రబలిన వ్యాధికి యిదియొక్కటే ప్రతిక్రియ యని వారు ఎప్పుడో ఒకప్పుడు తెలిసికొనెదరు' అని బెంగాల్ ముస్లిము అసోసియేషను వారి సత్కారసభలో ఉపన్యసించుచు పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ సి. రాజగోపాలాచారిగారు నుడివిరి.

మతప్రధానమగు రాజకీయములనువిసర్జింపవలెనని సత్కారసభకు వచ్చిన హిందువులను, మహమ్మదీయులను ఆయన ఉద్బోధించెను. 'మనము ఒక నూతన శకమును ఆరంభించి యున్నాము. తగవులాడుకొనుటకు వ్యవధిలేదు. మనమేమియు చేయక, కలహించుచుంటిమా స్వాతంత్ర్య మనుభవించుచున్న మనసీతి పరాధీనతలో నున్నప్పటి నీతికంటె హీనమగును. అందరము కలసి పనిచేసినగాని మన దేశము సౌభాగ్యవంతము కాదు. అందరము కలసి తినుట అందరముకలసి కూర్చుండుట అందరము కలసి ఆటలాడుట అనునవి మనము నేర్చుకొనక పోవుటవల్లనే మనము ఒండొరులతో కలహించుచున్నాము. ఇవి స్వల్పమైనవని కొందరు తలచుచున్నారు. కాని నా యభిప్రాయమిది: మనము స్వల్ప విషయములకుగా నుతగవులాడుకొనుచుండుటచే తత్స్వల్ప విషయముల ద్వారానే మనము మన విభేదములను తొలగించుకొనవలెను. ఇందులో స్త్రీలు గూడ చేరవలెను. ఈ కలహములలో యెక్కువగా నష్టపడువారు స్త్రీలే. మన అవివేకము వల్ల భారత మహిళా జనమునకు అపరిమితమైన కష్టములు వాటిల్లినవి. ఇండియా నీతి బాగుపడవలెనన్న మన మనోవైఖరి మారవలెను' అని ఆచారిగారు చెప్పిరి.

భారత యూనియను యెడల విధేయత ప్రకటించినందులకు ముస్లిములను ఆచారిగారు ప్రశంసించిరి. అందరు అన్యోన్యంగా నుండవలెనని ఉద్బోధించిరి. (అ. ప్రె.)

భారతదేశంలోని బుద్ధదేవాలయాలు

బర్మా ప్రధాని యాత్ర

గొరఖ్‌పూర్, డిసెంబరు 5: బర్మా ప్రధానమంత్రి థాకిన్‌నూ, విదేశాంగమంత్రి యు. టిన్‌టాట్ ప్రభృతులు ఇవాళ ఇక్కడికి విమానం మీద వచ్చారు. స్థానిక కాంగ్రెసు నాయకులు ప్రభుత్వోద్యోగులు వారికి స్వాగతం చెప్పారు.

పండిట్ నెహ్రూ ఆహ్వానించినందున తాము భారతదేశం వచ్చామనీ నిన్న గాంధీజీని సందర్శించి ఆయన ఆశీర్వాదాలు పొందామనీ థాకిన్‌నూ, మహారాజా ప్రతాప్ కాలేజీలో జరిగిన విద్యార్థి సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నాడు.

భోజనానంతరం కాశీయాకు విమానం మీద వెళ్లి, అక్కడి బుద్ధదేవాలయంలో భగవానుని సేవించి వచ్చారు. అప్పటికే చీకటి పడ్డందున, ప్రధానీ ఆయన బృందమూ ఆరోజునే సార్నాథ్ వెళ్ళడానికి వీలులేక పోయింది. వారు రేపు సార్నాథ్ సందర్శిస్తారు.

డా॥ టాన్ యున్ షాన్

నాంకింగ్, డిసెంబరు 6: ఒకానొక భారతీయ విశ్వవిద్యాలయంలో చైనా భాషాధ్యాపకుడుగా పనిచేస్తున్న డా॥ టాన్ యున్ షాన్ నిన్న జనరల్ చాంగ్ కైషేక్‌ను కలుసుకొని భారతదేశ పరిస్థితి గురించి సాకల్యంగా అధ్యక్షునికి తెలియజేశారు. చైనా భారతదేశాల సాంస్కృతిక సంబంధాలగురించి రాజధానిలో ఉపన్యాసాలు ఇవ్వడం పూర్తిచేసుకొని డా॥ టాన్ ఇండియాకు వారంరోజుల్లో తిరిగి వస్తాడు.

నిజాం సంస్థానకాంగ్రెస్ అధ్యక్షునికి విందు

శనివారం రాత్రి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకులు శ్రీరామనాథగోయింకాగారు నైజాంస్టేటు కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారికి, సత్యాగ్రహ కార్యాచరణ సంఘసభ్యులకు విందుచేసిరి. ప్రముఖులు మంత్రులు అనేకులు వచ్చిరి. హైదరాబాదు ప్రజాపోరాటమునకు సంబంధించిన అనేక అంశములను స్వామిజీ తెలియజెప్పిరి.

పారిశ్రామికవిద్యా సలహా సంఘము

చెన్నపురి, డిశంబర్ 7: పారిశ్రామిక విద్యావిషయములపై, పట్టప్రదానములపై ప్రభుత్వమువారికి సలహా నిచ్చుటకు, 28 సభ్

మధురధ్వని

రేమండ్

హ.వాల్వు ఆల్ వేవ్ ఇండియాలో తయారయిన రేడియో

మాడల్ F 15 D. A/C ధర 390/- రేవు పట్టణములలో

మాడల్ F. 10 ఎక్స్‌టెన్షన్ లౌడ్ స్పీకర్ వాల్యూమ్ కంట్రోల్‌తోకూడి రూ॥ 16/- సోల్‌ఏజంట్లు:

ప్లాల్ మిల్ లిమిటెడ్

పి. బి. నెం. 194, బొంబాయి.

మద్రాసు బ్రాంచ్: 8.పాలుల్లో రోడ్ మౌంట్ రోడ్, మద్రాసు.

వర్తకులు లేని యున్న స్థళములలో ఏజంట్లు కావలెను.

అమ్మకము

ప్రింటింగు మెషినరి

క్రైడిల్సు, సిలిండర్ ప్రెస్సులు, పేపర్ కట్టర్లు, పర్ ఫరేటర్లు మొదలైనవి స్టాకునుండి సప్లయి చేయబడును. వివరములకు: కోరమాండల్ కార్పొరేషన్ లిమిటెడ్., 120, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

మెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటి

ఈ మునిసిపాల్టీలో హైస్కూలు నకును, ఎలిమెంటరీ స్కూళ్లకును మంచి లేకు కొయ్యసామానులు (ఫర్నిచరు) బల్లలు, కుర్చీలు, డ్రాయర్లు వగైరా సప్లయి చేయుటకు గాను శ్రీ కమీషనరుగారివలన మునిసిపలు ఆఫీసులో 15-12-1947 తేదీని 4 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. పూర్తి వివరములు, టెండరు ఫారములు, స్కెచ్చులువగైరా ఆఫీసు పనిచేయు వేళలందు సెట్టు 1-కి రూ 0-8-0 లు కట్టి పొందవచ్చును. డిపార్టుమెంటువారు అంచనా వేసిన మొత్తము సుమారు రూ. 10,175/లు కట్టవలసిన ధరావతు మొత్తము రూ500/-లు. సామానులు 15-3-48 తేది లోపల సప్లయి చేయవలెను.

(Sd) Hyder Ali Khan,
కమీషనరు.

వ్యవసాయదారులకు శుభవార్త.

12 H. P హారిజాంటల్ విత్తె ఇంజన్లు స్టాకు S. S "క్యూడా" స్టీమరుపై వచ్చుచున్నవి. వెంటనే వ్రాయుడు. 'వింకో', స్ప్రే పెయింటింగ్ ప్లాంటు, బ్రిటిషు రకము 2½, 3 ఘ. అడుగుల మాడెల్సు మోటారైజాడు, 230 వోల్టులు, సింగిల్ ఫేజ్, 50 సైకిల్సు వెంటనే డెలివరికి సిద్ధముగా నున్నది. వివరములకు:

British & Eastern Engineering Co
Khaleeli Mansions, Mount Road,
Madras, Grams: "Briteast"

ఉచితము

క్రింది స్యాంపుల్సు వగైరా అమ్ముటకు ఏజంట్లు కావలెను. ఒకజత నాజలు, ఒకజత చెవులపోగులు రెండు బొంబాయి ఫాషన్ పుంగరాలు ఒక లాకెట్ కాంపిలుగా పంపబడును. క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపబడును.

BHAI & CO., J. L. Qr. Meerut.

ఉబ్బసం మందు

ఈ చిత్రకూట కొండమూలికను పౌర్ణమి నాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

SHRI CHITRAKUT DAMANASHAK AYURVEDIC SIDH SEWA ASHRAM, P.O. CHITRAKOT, (Banda) U. P

అమెరికన్ కెమేరా



ఇపుడే వచ్చినది. అమెరికన్ గ్లిక్సు కెమేరా. పనిబడ్డగూడ దీనితో మంచి ఫోటోలు తీయవచ్చును. ప్రతి కెమేరాతో తోలుసంచి, 16 ఫోటోలకు ఫిలిములు, ఉచితము. ఖరీదు రు, 21/- పోస్టేజి రు 1/-.

PARKER WATCH CO.
166, Harrison Road, Calcutta

గనోక్వెస్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసి రాజమండ్రి

సరిహద్దు రాష్ట్రంలో ఖాన్ సోదరుల అజ్ఞాతవాసం

కాశ్మీర్‌లో అధునిక భారత ఆయుధాల చవిచూచిన సరిహద్దు ప్రజలు లీగ్ ప్రచార సత్యాన్ని గ్రహింపగలరని ఖాన్‌సాహెబ్ విశ్వాసం

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరియగు జేమ్సు డబ్ల్యియు. మైకేల్సుగారు సరిహద్దురాష్ట్రములలో పర్యటనము చేసి, ఇటీవలనే ఢిల్లీకి తిరిగివచ్చిరి. వీరు అచటి పరిస్థితులను గూర్చి వ్రాసిన మూడు వ్యాసములలో ఇది ఒకటి.

నేను ఖానుసోదరులను కలిసికోవలెననియు వారితో మాట్లాడవలెదననియు కోరి ముఖ్యంగా ఆ సంకల్పంతో పెషావరుకు వెళ్లినాను. గత ఆగస్టు 22 తేదీని ఖుద్దై ఖిద్మత్‌గార్ పార్టీ మంత్రివర్గము బర్తరపు చేయబడిన వాటినుండియు ఖానుసోదరులను గూర్చి ఏమియును ఇండియాలో ఉన్న వారికి తెలియవచ్చుటలేదు.

డాక్టరు ఖానుసాహెబు గారుగాని, అబ్దుల్ గఫూరుఖానుగారు గాని పెషావరులో లేరు. అందువల్ల వారిని కలిసికొనుటకు మార్గోపాయము చూపవలసినదని వారి పార్టీ అనుచరుల సహాయము కోరితిని.

మెహరుచందు ఖన్నాగారి యింటికి మొట్టమొదట వెళ్లితిని. వారి యింటికివెళ్లి వారిని కలిసికొన్నట్లయితే, డా॥ ఖానుసాహెబుగారి స్వగ్రామమైన చర్సద్దారుకు ఆయన నాకుతోవచూపగలరని ఆసించాను. కాని, ఖజానాశాఖ మాజీ మంత్రియైన మెహరుచందు ఖన్నాగారు గడచిన రాత్రియే అరెస్టు చేయబడిరని తెలిసినది. పెషావరులో ఉన్న ఆయన బంగాళా బావురుమంటూఉంది. కాని అక్కడ వయస్సు ముదిరిన ఎర్రచొక్కా పార్టీ (రెడ్‌షర్టు) నాయకుడు ఒకడు కూర్చుండి డా॥ ఖానుసాహెబుగారికి రాజకీయ రంగంలో మిత్రుడైన మరొక పెద్దమనిషి వద్దకు నన్ను వెళ్లవలసినదిగా కోరి ఆ మిత్రుని పేరు ఒక కాగితంమీద వ్రాసియిచ్చాడు. కాని అతడు కూడా దరిమిలాను అరెస్టు అయినాడు.

ఆఖరుకు అతనిని వెతకుకొని అతని వద్దకు వెళ్లాను. నాకు కావలసిన సహాయ మేమిటో ఆయనతో చెప్పాను. అంతట ఆయన నన్ను తన యింటివెనుక గదిలోనికి తీసికొనివెళ్లి కూర్చోబెట్టి, కమ్మని పలాను కాఫీయిచ్చి మర్యాద చేశాడు.

ఎర్రచొక్కాలపార్టీ నాయకులను అరెస్టు చేస్తున్నారనియు యీ విధంగా యీ పార్టీని నిర్జీవం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారనియు ఆయన సంభాషణ వశంగా అన్నాడు. "నావంతు ఎప్పుడు వస్తుందో నాకు తెలియదన్నాడు. కాని, మరొకవారం అయ్యేసరికి ఆయన వంతు కూడావచ్చి అరెస్టు అయినాడు. ఈ సంభాషణ ఆయన చేయుచున్నప్పుడు కొంచెం ఉంకుతూనే మాట్లాడినాడు. డా॥ ఖానుసాహెబుగారి వద్దకు వెళ్లనిమిత్తము నాకు సహాయము చేయవలసినదిగా ఆయనను కోరితిని. వంటనే ఏదో యింకొక ఆలోచనలోపడ్డాడు. కొంతసేపటికి, నాపంక దూచి "సుందరదృష్టవశాత్తు నేడు నాకొక చాలా జరూరైన ముఖ్యమైన పనిఉన్నదండీ" అన్నాడు.

ఇదివర కొకసారి మంత్రిగా పనిచేసిన ఖానుగారి అబ్బాయి పనిచేశాడు. ఆయన వద్దకు వెళ్లి పరిచయం చేసుకొని నా పరిస్థితి వివరించాను. ఆయన నన్ను తన తోటలో కూర్చుండి తన సవుకర్లతో కలిసి మెలిసి యిష్టాగోష్ఠిగా కబుర్లు చెప్పుతున్నాడు. ఆయన స్నేహపూర్వకంగానే నాతో మాట్లాడినాడు. కాని, నాకు ఆయన వల్ల కావలసిన సహాయమును నేను మనవిచేసికొనినెంటనే, ఆయనకూడా తనకు ఆనాడు ఎదో ముఖ్యమైన యితరవ్యవహారమున్నదని జవాబుచెప్పెను. కాని, డా॥ ఖానుసాహెబుగారి కుమారునివద్దకు వెళ్లండని నన్ను పంపించాడు. ఆయన వద్దకు వెళ్లగా ఆయన తన మోటారు కారును యిచ్చి నన్ను డా॥ ఖానుసాహెబుగారి గ్రామానికి అనగా చర్సద్దారుకు పంపించెను.

సరిహద్దురాష్ట్ర ప్రధాన మంత్రిగా పనిచేసియుండిన డా॥ ఖానుసాహెబుగారిని మరునాడు ఉదయము కలిసికొన్నాను. ఆయనమాత్రము పోలీసువారంటే భయం లేకుండానే నాతో మాట్లాడెను.

"ముస్లింలీగు ప్రభుత్వము ఏదో కొంతకాలంవరకే తమ పార్టీబలం వృద్ధిచేసుకొనుటకు ప్రచారం సాగిస్తూఉండగలదు. కాని, ప్రజలందరికీ కావలసిన ఆహారపదార్థాలు, చక్కెర మొదలైనవాటి కొరత తీర్చవలసియున్నది" అన్నాడు.

"కాశ్మీరమును సులభంగా జయించుకొని రావచ్చునని ముస్లింలీగు పార్టీనాయకులు పథకములు పురిగొల్పి వారికొక భ్రాంతిని కలుగజేసి కాశ్మీరం మీదకు పంపించారు. కాని, అచట ఇండియా ప్రభుత్వపు సేనలు ప్రయోగించెడి ఆధునిక కాయుధ బలమునకు తాళజాలక వారు తోక ముడవపెట్టి స్వగృహములకుగ్గి తిరిగి రాగలరు. వారి దుర్భిక్షములుకూడా తొలగిపోగలవని ఖానుసాహెబుగారు భవిష్యత్తు సూచించిరి.

డా॥ ఖానుసాహెబుగారు ముస్లింలీగును బ్రిటిషువారిని తీవ్రంగా నిందించెను. కాని, ఆయన కాంగ్రెసువల్ల నేరములేదని విడిచి వేయలేదు. "దేశవిభజనకు కాంగ్రెస్ నాయకులు అంగీకరించవలసినది కాదు." అని స్పష్టంగా అన్నాడు. తనకు తన సోదరునకు యీ రాష్ట్రములో ఎటువంటి అనుచరవర్గబలమున్నదో పరిశీలించు నిమిత్తమై లీగు పార్టీబలము ఎంతగరకున్నదో పరిశీలించు నిమిత్తమై ప్రస్తుతపు ముస్లింలీగు పార్టికి చెందిన ప్రధానమంత్రి యీ రాష్ట్రములో ఎన్నికలను ఎందుచేత జరుపలేదో ఆ ప్రధానినే ఒకసారి అడుగవలసినదని డా॥ ఖానుసాహెబుగారు తమ సంభాషణలో పలుమార్లు నాతో అన్నారు. ఇతర హద్దు రాష్ట్రప్రజలు పాకిస్తానులో చేరగోరుచున్నారా లేదా అని నిర్ణయించుటకై ప్రజాభిప్రాయమును తెలిసికొనుటకు జరిగియుండిన ఎన్నికలు న్యాయంగా సవ్యంగా జరిగియుండిన యెడల, ముస్లింలీగుపార్టీ గెల్చియుండెడిది కాదని ఆయన నమ్మకము.

"ఆగస్టు 15 తేదీకి పూర్వమే నన్ను ప్రధాన మంత్రిపదవికి రాజీనామా యివ్వమన్నారు. కాని నేను అంగుకు నిరాకరించాను. కొత్త ఎన్నికలు జరిపేవరకు నేను నా పదవిని విడిచిపెట్టనన్నాను. నన్ను పదవిలోనుండి తొలగించవలెనంటే, వారు అక్రమపద్ధతినే అనుసరించవలసియుంటుంది. నన్ను బర్తరపు చేయడంతోనే, రాష్ట్రంలో సంక్షోభం ఆవరించింది. ఆగస్టు 22 తేదీని నా బర్తరపు జరిగింది. ఆగస్టు 23 తేదీనాడే రాష్ట్రంలో అల్లకల్లోలం ఆరంభమైంది. ఇది మాత్రం అద్భుతంగా జరిగింది అని డా॥ ఖానుసాహెబుగారు చివరకు అన్నారు. నేను సెలవు తీసికొని వెళ్లిపోవుటకు సిద్ధపడుచుండగా ఆయన భార్య (ఆమె ఆంగ్లేయ స్త్రీ) కొంచెం రంగువెలసిన ఫోటో ఒకటి తెచ్చి నాకు చూపించింది. ఇద్దరు భారతీయ విద్యార్థులు కలిసి 1913 సం॥లో లండనులో తీయించుకొన్న ఫోటో అది. ఆనాటి ఫ్యాషనుగా ఎత్తైయిన మడమలుగల బూట్లు తొడిగి, ఇస్త్రీ మడత చెడకుండా తొడిగిన డ్రెస్సులో ఉన్నారు. వారిద్దరిలో ఒకరు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ విద్యార్థియగు జవహరిలాలు నెహ్రూగారు. రెండవ విద్యార్థి డాక్టరు ఖానుసాహెబుగారు జవహరులాలు నెహ్రూగారు ఇంగ్లాండులో చదువుముగించి ఇండియాకు పోవుచుండిన సందర్భములో తీయబడిన ఫోటో యిదియని ఖానుసాహెబుగారి భార్య నాతో అన్నది.

"ఆప్పటికంటె యిప్పుడు నాకు బాగా బట్టలు కుట్టింది, అవునంటారా? కాదా?" అని తన కళ్లజోడుతో ఆ ఫోటోను పరీక్షిస్తూ ప్రక్కనున్న భార్యతో ఖానుసాహెబుగారు అన్నారు. "కూనాడు ఇక్కడ ఉంటామని ఆరోజులలో మనము కలలుగంటిమా అనుకోలేదు. ఆరోజులలో మనము పెన్సిలు ఆటలోను, క్రికెటు ఆటలోను, కిట్టుపేక ఆటలోను ఆప్తస్థలిగా యుండెడివి." అని ఖానుసాహెబుగారు అన్నారు.

"నేను ఎన్నడూ తగాదాపడియుండని మిత్రుడు నెహ్రూ ఒక్కడే—నేను చూచినవాళ్లందరిలో ఆయన దివ్యమైన మనిషి. మా విద్యార్థిదశలో కూడా కష్టవాళ్లిద్దరు మాలోమాకు ఏ తగాదాలు వివాదాలు వచ్చినప్పటికీ జవహరిలాలు నెహ్రూగారే ఎప్పుటూ మధ్యస్థుడై పరిష్కరిస్తూ ఉండేవారు" అని నెహ్రూను ప్రశంసిస్తూ అన్నాడు.

డా॥ ఖానుసాహెబుగారు చర్సద్దారులో కొత్తగా నిర్మింపబడిన బంగాళాపని చూస్తూ విశేషంగా కాలక్షేపం చేస్తూ ఉంటారు. అది ఆయన జన్మస్థానము. తమ భూములను అజమాయిషీ చేసుకొంటూ తమ యింటిని కొంత అభివృద్ధి చేస్తూ ఉండుటకు ఆయన సంకల్పించుకొన్నారు. ఆయన యీ రాజకీయ అజ్ఞాతవాసంలో నుంచి బయటికి రావలసిన ముహూర్తం వచ్చేవరకు యిలాగే కాలక్షేపం చేయుదలచుకొన్నాడు.

చర్సద్దారునుండి బయలుదేరి వెళ్ళిపోతూ, సద్యారు బాదులో గఫూరుఖానుగారు ఏర్పరిచిన రెడ్‌షర్టుల శిక్షణా శిబిరమును చూచుటకు వెళ్లితిని. అక్కడ సరిహద్దగాంధీ చేతులను, మోకాళ్లను నేలమీద వంచి అచ్చట భవనమునకు నిర్మింపబడుచున్న ఒక కొత్త భవనమునకు వాలంటీరులుగా పనిచేయుచున్న పనివాండ్లకు తోడ్పాటుగా తానుకూడా పనిచేయుచుండెను. ఆయన సోదరుడైన ఖానుసాహెబుగారి వలె పీఠ అంతగా మనసువిప్పి మాట్లాడేవారుకారు. ప్రస్తుతపు గవర్నమెంటువారు తనమీద చర్యలు జరుపుటకు అవకాశ మిచ్చేటటువంటి విషయములను తన నోటివెంట వెల్లడించుకుండా జాగ్రత్తగా మాట్లాడుతారు. ఖుద్దై ఖిద్మత్గారులపై నారంపబడుచున్న నిర్బంధ విధానమును మాత్రము తీవ్రంగా ఖండించారు. "మా పక్షమున పని చేయు సేవకులను అరెస్టు చేస్తున్నారు. "కూనా" అని మా వారపత్రికన్ను నిషేధించి అణచివేశారు. మొట్టమొదట మా పత్రికకు నెల్లకాగితం సప్లయిచేయ నిరాకరించిరి. మేము లోపాయికారీగా తెల్లకాగితమును సంపాదించుకొన్న తర్వాత మా పత్రికను అచ్చువేయరాదని నిషేధించారు" అని గఫూరుఖానుగారు నాతో అన్నారు. ఆయన నిర్మింపబడినదగు రెండు తక్తుల శిక్షణా శిబిరముమీద కర్ధ్రంగు జెండా ఒకటి ఎగురుతోంది. భవనములోపల పెద్ద గడ్డము పెరిగిన ఉపాధ్యాయుడు ఎర్రచొక్కాలవారికి కొందరికి పుష్టిభావమునేర్పుచున్నాడు. ఇప్పుడు యీ ఎర్రచొక్కాలవారికి యీ విధమైన విద్యాశిక్షణము నొసంగుటకప్పుడు మరొక వ్యాసంగ వేదియును తనకు ప్రస్తుతము లేదని గఫూరుఖానుగారు అన్నారు. సెప్టెంబరు 8 తేదీని తమ రెడ్‌షర్టుపార్టీవారు కాంగ్రెసుతో సంబంధం విడవాడుకొన్నారనిన్నీ, ఆ నాటినుండియు కాంగ్రెసు త్రివర్ణ పతాకమును తీసివేసి యీ ఎఱ్ఱజెండాను ఎగురవేయుచున్నామనిన్నీ, ఈఎఱ్ఱజెండా కమ్యూనిజమునకున్నూ (సామ్యవాదమునకున్నూ) సంబంధం లేదనిన్నీ ఆయన చెప్పిరి.

"మీరు త్వరలోనే తిరిగి మీ రాజకీయ వ్యవహారములను సాగించదలంచిరా?" అని నేను ప్రశ్నించాను. "ఏది ఎట్లా జరుగుతుందో కనిపెట్టి చూస్తునిరీక్షిస్తూ ఉన్నాము" అని ఆయన జవాబుచెప్పాడు.

నేను అచటినుండి మోటారులో ఎక్కి బయలుదేరిపోవుచుండగా, చేతితో వడికి నేసిన బూడిదరంగు శాలువ నొకటి మహమ్మదు ప్రవక్తవలె ఆయన తన తలకు కప్పుకొని తిరిగి మోకాళ్లు చేతులు నేలపై వంచి తన పనిలో తాను నిమగ్నుడైనాడు.

కంట్రోల్సు ఎందుకు రద్దుకావాలి?

భారతదేశంలో ఉత్పత్తిఅయ్యే ఆహార ధాన్యాలు దేశ అవసరాలకు సరిపోనందున సప్లయి అందరికీ సరిగా జరగటానికని మొదట్లో కంట్రోల్సు వచ్చినయి. ఒకవేళ ఉత్పత్తి సరిపోయినాగూడా, యుద్ధకాలంలో ఆహార పదార్థాల ఎగుమతి చెయ్యడం అవసరంకాబట్టి దేశంలో ఉత్పత్తిఅయ్యే ఆహారపదార్థాలను అక్కడకు తీసుకుపోతూవచ్చారు. ఇల్లా ఎగుమతులు వచ్చేసరికి ప్రజల్లో భయంబయలుదేరి, వాటిని దాచెయ్యడం ప్రారంభించారు. యుద్ధం ముగిసి రెండేళ్ల నాల్గుమాసాలైనది. ఈ మధ్యకాలంలో మనకు తేలిందేమిటంటే, శాంతికాలంలోగూడా ప్రజావసరాలకు తగినంత ఉత్పత్తి ఈదేశంలో లేదనీ, అదివరకు బర్మానుంచివచ్చే దిగుమతులు యుద్ధంతో ఆగిపోయినయి. జపానువాడి దెబ్బతో బర్మా ఉత్పత్తికే మొప్పంవచ్చింది. అందువల్ల భారతదేశానికి మామూలుగా వచ్చే సప్లయి ఇంకా అందుకోవడానికి వీలులేకపోయింది.

ఇకజపానునుంచి బియ్యం దిగుమతిచేసుకోవడానికి మన ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లుచేసింది. లోటును భర్తీచెయ్యడానికి ప్రభుత్వం ఎప్పుడైతే పూనుకున్నదో సప్లయిలూ, పంపకమూ కంట్రోలు చెయ్యడం అవసరమని ప్రభుత్వంవారు కనుకోవడం సహజం. దేశంలో ధాన్యం పంటపెంచితేనేగాని ఈ సమస్య సాంతం తీరేది కాదు. అందుకోసం భారతదేశమంతా ఒక్క కుటుంబంగా పరిగణించుకోవాలి. భారతీయులంతా ఒక్క కుటుంబమని ఎంచాలి.

అంతేగాని ఉత్పత్తిదార్లనీ, వాడుకదార్లనీ చీలికలు కల్పించడం నిమపూరితమైన జాతీయత్యాలను సృష్టించడమౌతుంది. అలాచేస్తే పంటదార్లు, ఉత్పత్తిదార్లు మాత్రమే సంఘజీవాన్ని కాంక్షించేవారనీ, మిగతావాళ్లంతా వాళ్ల పరాన్నభుక్కులనీ అర్థం రావడానికి ఆస్కారము ఉంది. అటువంటి పక్షపాతం చెయ్యడం న్యాయంకాదు. అది తప్పు.

ఉత్పత్తిదార్లు సంఘానికంత అవసరమో, వాడుకదార్లు అంత ముఖ్యులే. నూలు తీసేవాడూ, నేతనేసేవాడూ. పెట్టుబడిపెట్టువాడు, కమ్మరీ, కంసాలీ, కలంకారీ, ఉపాధ్యాయుడూ, ఆచార్యుడూ అంతా గ్రామానికి ఉండితీరవలసిన వారే. ఏదేశ లేకపోయినా ఇబ్బందే కదా! వాళ్లకి అన్నంపెడితేనేగాని మనకు నాగళ్లు లేవు. కుంటెలుఉండవు. చెప్పులు కుట్టరు. పిల్లలకు చదువుండదు. బట్టలు నెయ్యరు. కడ్రంగి లేకపోతే వ్యవసాయమే లేదు. అందువల్ల గ్రామమంతా ఒక్కటిగా కుటుంబంగా పంచుకోవాలి. వాళ్లంతా



[డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు]

ఉత్పత్తిదార్లుగా ఉండలేరు. ఏవృత్తి కావృత్తి మనుష్యులు ఉండాలి. పాఠం చెప్పేవాళ్లు ఉండాలి. చదువుకోనేవాళ్లుఉండాలి. లెఖ్ఖలువ్రాసేవాళ్లు కావాలి. శాంతి భద్రతలు కాపాడేవాళ్లుకావాలి. గ్రామానికి అవసరమైన సేవలను ఇల్లా విభజించుకున్నారు.

నేను పంట పండించేవాణ్ణి కనుక నా ఇష్టమొచ్చినధరకు నే నమ్ముకుంటానని ఉత్పత్తిదారు చెప్పటానికి వీలులేదు. అదే విధంగా పంటదార్లకు తమ ఇష్టంవచ్చిన ధరలకు తమ వస్తువులను అమ్ముకొమని ఇతరవృత్తులవారు అనరాదు. గ్రామజీవితాన్ని పాలించే ఒక న్యాయసూత్రం, ధర్మసూత్రం ఉన్నవి. అందువల్ల ఆయా వృత్తులవారు పరస్పరము సహకారము చేసుకుంటూఉంటారు. అటువంటి న్యాయం అమలుజరుగవలసిందే. ఆ దృష్ట్యా మాన్తే పంటదారు ఇష్టంవచ్చినధర అడగటం అన్యాయమని శేలుతుంది.

నాధరలు కంట్రోలు చేస్తున్నారుగాని, మాకు కావలసిన అవసరాలు కంట్రోలు ధరలకు ముట్టడంలేదనేది సబబైన ఆక్షేపణ. ఏతావాతా తేలిందేమంటే గైను ఉత్పత్తిని, అదిని ఇతని అవసరాలను కంట్రోలుచెయ్యాలి. లేదా, పూర్తిగా అన్నిట్లకూ కంట్రోల్సు ఎత్తెయ్యాలి. అయితే ఇందువల్ల దేశానికి కావలసిన నంత ఉత్పత్తి సమస్య అల్లానే ఉండి పోయింది.

దేశానికి ఆహార ధాన్యాలెన్ని కావాలో, వాణిజ్య పంటలెన్ని కావాలో వాటివాటి నిష్పత్తి సక్కగా నిర్ణయించి ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలుత్పత్తి అయేట్లు చూడాలి. ఇంతకు మించి వాణిజ్య పంటలు పొలాల్లో పండించ రాదని నిబంధన చెయ్యాలి. వాకు ఆహార ధాన్యాలు వేస్తే తగిన డబ్బు రావని గైను అంటాడు. వాకు తిండి ఉండదని మిగతావాళ్లు అంటున్నారు. ఇతరులకు తిండిలేకుండా గైను చేస్తానంటే అట్టి చర్యల గట్టిగా అరికట్టాలి. అందువల్ల గైతులు కష్టంగా అనకున్నా దేశక్షేమాన్ని ఎంచి ఆ విధంగా చెయ్యక తప్పదు. ఈ దేశాన్ని గ్రామాన్ని ఒక్కటిగా ఎంచి నట్లయితే ఇది చెయ్యక తప్పదు.

కంట్రోల్సు తీసేస్తే మొదట కొంచెం కష్టంగా ఉండటం నిజమే. ఒక ఘట్టం నుంచి, ఇంకో ఘట్టానికి మారే ప్రతి పరిణామావస్థలోనూ వ్యతిరేక ఫలితాలు తప్పవు. దేశాన్ని విభజించినందువల్ల కల్గిన ఫలితాలేమి? బ్రిటనునుంచి భారతదేశానికి అధికారం వచ్చినందువల్ల ఏం జరిగింది? అందువల్ల అధికారం మార్చటం గర్హ్యమని అనలేముకదా? అధికారం మనహస్తగతం కావాలన్నాము. ఈ దేశాన్ని దేవుడికో, అరాచకానికో వదలి దయచెయ్యండన్నాము. అందువల్ల పరిణామదశలో ఇక్కట్టులు తప్పవు. పరిణామదశలో ఏర్పడే సంక్షోభానంతరం నూల్న వ్యవస్థ రావచ్చును.

కంట్రోల్సు ఎత్తివెయ్యడానికి మనము ఒక అయిదు సంవత్సరములు ఆగినా, పరిణామదశా, అందలి ఇక్కట్టులు అనివార్యములు. అందువల్ల కంట్రోల్సు ఎత్తివేసినందువల్లవచ్చే ఇబ్బందులకూ, అవి సర్దుకునేదశకూ మనము సంసిద్ధమనుటయ్యా అవసరము కంట్రోల్సు ఎత్తివేసినందువల్ల ఏదో ఇబ్బంది వస్తుందని భయపడటం ధైర్యమనిపించుకోదు.

అయితే కంట్రోల్సు ఎత్తివెయ్యడానికి ముందు తగిన బందోబస్తు అవసరం. ఆహార ధాన్యాలను ఇతర దేశాలనుంచి తగినంతగా దిగుమతిచేయించుకోవాలి. అవి ప్రభుత్వ అజమాయిషీలో ఉండాలి. ఉత్పత్తిని పెంచాలి. ప్రభుత్వం గట్టిగా పూనుకొని పని చెయ్యాలి. ఇప్పుడున్నట్లు పరిస్థితులు ఉంటే ఈ డిపార్టుమెంటు లనేవి అభివృద్ధినిరోధకంగా ఉన్నయి. ఇవి విపరీత నిరోధకశక్తులుగా తయారైనయ్. వీటికి అధికారేతర అడ్వయిజర్లు ఉండాలి. అధికారులశాస్త్రజ్ఞానానికి అధికారేతరుల ఇంగితజ్ఞానాన్ని సమన్వయించాలి. ఇంగితజ్ఞానంలేని శాస్త్రజ్ఞానం ప్రయోజన రహితం. శాస్త్రజ్ఞానంలేని లోకజ్ఞానం అర్థంలేదు. ఈ రెండు శక్తులూ మేళవించి సేవలో ఉత్పత్తిని అత్యధికంగా పెంచవచ్చు. డిపార్టుమెంట్లు, బ్యూరోస్ట్లు, మాన్యుయల్సూ, స్టాండింగు ఆర్డర్లు అభివృద్ధి మార్గానికి అడ్డంరాకుండా అదుపులో ఉంచి, ప్రభుత్వాన్ని, దేశాన్ని అభివృద్ధి మార్గాన నడిపించడం అవసరం.

మీ లివరునందలి పిత్తమును ప్రకోపింప చెయ్యండి—

తనభస్మం కాలమెర్ వాడకుండా చెయ్యండి— అప్పుడు మీరు ఉదయాన వక్కమీంచి అతి ఉత్సాహంగా దుముక్కుంటూ లేస్తారు.

ప్రతిదినం మీలివరు 24ఔన్సుల పిత్తరసాన్ని పేగులోకి పంపుతూఉండాలి. తగినిత్తం ధారాళంగా ప్రవహించకపోతే మీఆహారం జీర్ణంకాకపోవచ్చు అది పేగులలోనే పులిచి పాడయిపోవచ్చు. అప్పుడు వాయువుతో మీపొట్ట ఉబ్బరిస్తుంది. మీకు మలబద్ధం ఏర్పడుతుంది. చికాకుగా. విరుత్సాహంగా ఉంటుంది.

ఈ24ఔన్సుల పిత్తరసాన్ని పేగులలోకి ధారాళంగా పంపేందుకూ, మీకు చురుకుతనం కలిగించేందుకూ చిరకాలంగాఉన్న ఈకార్డర్సు లిటిల్ లివర్ మాత్రలు ఉపకరిస్తవి. వేరొక స్యాంపిల్ తెప్పించండి. సేవించవలసిన విధంగా సేవించండి. ఎత్తం ధారాళంగా ప్రవహించ తేపేందుకు వలనైనది. కార్డర్సు లిటిల్ లివర్ మాత్రలనే అడగండి.

ఉబ్బసము

ఉబ్బసం దమహరణ అమృతధారా 27-12-47 పౌర్ణమినాడు ఒకమోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

SRI GITA KARYALAYA-
P. O. Chitrakot U. P.

మీబిడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. డబ్లియు.

గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, జంకవిరోచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణమగు కలతలు అన్నిటికి మందిచ్చును

BENGAL CHEMICAL
Bombay
14

హైదరాబాదు ప్రజాసమరానికి రాష్ట్రపౌరుల సహాయం

అత్యంతావశ్యకమని స్వామి రామానందతీర్థగారి విజ్ఞప్తి

చెన్నపురి, డిసెంబర్ 7: "హైదరాబాదు ప్రజాసమరమునకు చెన్నరాష్ట్ర ప్రజల, ఆర్థిక, నైతిక సహాయము అత్యవసరము. ప్రజాప్రభుత్వ స్థాపనకై మీ సహాయ మర్థించుచున్నాను" అని స్వామి జీ గోఖల్ హాల్‌లో ప్రసంగించుచూ చెప్పిరి. చెన్నపురి మేయరైన డా॥ కృష్ణారావుగారు రభ్యక్షత వహించిరి.

శ్రీ ప్రకాశంగారు ప్రసంగించుచూ చెన్నరాష్ట్ర పౌరులందరునూ స్వామిజీ విజ్ఞప్తిని గౌరవించి సంపూర్ణ ధనసహాయము చేయవలెననియూ, యువకులందరునూ పౌరసేన క్రింద శిక్షణను పొందవలెననియూ, త్వరలో హైద్రాబాదు సోదరులను దాస్యవిముక్తులను చేయవలెననియూ, చెప్పిరి. శ్రీయుతులు కాళేశ్వరరావు, బియూబాని, చెంగల్వరాయన్ గారలు కూడా మాట్లాడిరి.

శ్రీ యన్. కృష్ణమూర్తిగారు వందనము లర్పించిరి.

హైద్రాబాదు ముస్లింలకు స్వామీజీ సలహా

"ఉద్యోగములలోనూ, వర్తకములోనూ, తదితరమైన హోదాలలోనూ, ప్రభుత్వపు ప్రాపకముతో, సంస్థానములోని కొందరు మహమ్మదీయులు తమ ఆర్థిక, సాంఘిక జీవితములను లాభకరముగా గడుపుచున్నారు. పక్షపాతయుతమైన ఈ వ్యవస్థలో సామాన్య మహమ్మదీయునికి లభించు లాభము శూన్యము. ప్రజాస్వామ్య విధానమును పరిపాలనలో ప్రవేశపెట్టినచో మహమ్మదీయుల ఆర్థికవ్యవస్థ దెబ్బ తినునని ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారు ప్రచారము చేయుచున్నారు. ఈ వాదనవలన బాగుపడునది నవాబులు, పెట్టుబడిదారులు మాత్రమే. ఒక్క ప్రజాస్వామ్య విధానము మాత్రమే సామాన్య ప్రజానీకపు జీవితములను చక్కబరుపగలదు. ప్రజాస్వామ్యములో ఒకవర్గమువారు ఇంకొక వర్గమును దోపిడీ చేయుటకు అవకాశము లేదు. బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు హిందూ ముస్లిం సరిసమాన ప్రాతినిధ్యము పునాదిగా యుండవలెననుట ధీరుత్వమునకు నిదర్శనము. ప్రజాస్వామ్యములో ఒకరికొకరు భయపడవలసిన అవసరము కాని, అవకాశము గాని లేదు. ప్రజాస్వామ్యేతర విధానము నవలంబింపదలచినచో, పశుశక్తియే పరమావధికావలెను. అప్పుడు జనసామాన్యమునకు, ప్రభుత్వమునకు నాగరికతా సంబంధములు ఉండజాలవు. నేడు ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌వారు ప్రభుత్వసహకారముతో, శక్తివంతమైన ప్రజాక్షేమమునకు విరుద్ధమైన ఫాసిస్ట్ విధానమును అవలంబించి, మతద్వేషములను పురికొల్పి, సంస్థానములో అశాంతిని ప్రబలముచేయుచున్నారు. వీరి యత్నాలను విస్తృతము చేయుటకు అరబ్బులు, పఠానులు ఉపకరణములుగా పని చేయుచున్నారు. సంస్థానోద్యోగములలో నూటికి 95 వంతులు మహమ్మదీయులే. మిగిలిన 5 వంతులు ఉద్యోగములన్నియు ఒక హోదాగాని, అధికారముగాని కలిగి యున్నవి కావు. అందుచే ఆ 5 వంతులునూ హిందువులకు ఇవ్వబడుచున్నవి. ఇట్టి ప్రభుత్వ విధానములో సామాన్యుడెవ్వడునూ, అభివృద్ధి చెందుటకు అవకాశము లేదు. దీనివలన లాభమును పొందగలిగినది నవాబులు, జాగీర్దార్లు, దేశముఖులు మాత్రమే" అని స్వామి రామానందతీర్థగారు నిన్న సాయంకాలము ఉడ్‌లాండ్స్ హోటల్‌లో జరిగిన విలేఖరుల సమావేశములో వివిధ ప్రశ్నలకు సమాధానములుగా చెప్పిరి.

ముందుగా స్వామిజీ ప్రసంగించుచూ, హైదరాబాదులో విజృంభించుచున్న ఫాసిస్ట్‌శక్తుల ప్రమాద పరిమాణమును భారతప్రజానీకము గుర్తింపకపోవుట తప్పిదము కాగలదనిరి. ఇట్టి ఫాసిస్టుశక్తుల స్థావరము, ఇండియా హృదయములో నున్నది. యథాతథపు ఒడంబడికయొక్క జీవితకాలము ఒక సంవత్సరమే అయినను, ఈ ఫాసిస్టులు ప్రబల ప్రమాదమగుటకు ఈ సంవత్సరము చాలును. పైగా ఇండియన్ యూనియన్ ప్రభుత్వము, నైజాంప్రభుత్వమునకు ఆయుధములనుకూడా సప్లయి చేయవచ్చునని ఒడంబడికలో చెప్పబడియున్నది. నైజాంసైన్యమునకు చేరు ప్రతి ఒక్క తుపాకీ పండు, ప్రజోద్యమమును అణచుటకు మాత్రమే వినియోగముకావింపబడును. కావున యూనియన్ ప్రభుత్వము జాగ్రత్త పడవలెనని స్వామిజీ హెచ్చరించిరి.

కాందిశీకులు

కాందిశీకుల విషయమై విలేఖరుల ప్రశ్నకు సమాధానముగా స్వామిజీ యిట్లు చెప్పిరి: 140 లక్షల జనసంఖ్యగల సంస్థానమునుంచి, ఇంతవరకు పారిపోయి వచ్చినది ఒక లక్షమంది మాత్రమే. ఎక్కువగా హింసాధనికులు వచ్చివేసిరి. అందుచే నిసర్గులైన వీదలుకూడా బయటకు రావలసివచ్చెను. భయపడి వచ్చివేసినవారు కొన్ని వేలకంటె ఎక్కువఉండరు. ఫాసిస్టుశక్తులను, ప్రజానీకము తీవ్రముగా ప్రతిఘటించుచున్నది. ముఖ్యముగా అనేక గ్రామములలో ప్రభుత్వపు చిహ్నములేలేవు అని స్వామిజీ చెప్పిరి. అయినను ఈ కొద్దిమంది ప్రజలుకూడా పారిపోయిరారాదని స్వామిజీ చెప్పిరి. చావో, బ్రతుకో తమ తమ గృహములను, గ్రామములనుమాత్రమే ప్రజలు అంటిపెట్టుకొని యుండవలెను. అంతిమ విజయము మనదేనని స్వామిజీ చెప్పిరి.

త్వరలో ప్రతిసర్కార్‌ను స్థాపించు అవకాశము లున్నవాఅని స్వామిని అడుగగా, "భవిష్యత్తులో అనేక సంఘటనలకు అవకాశము ఉండవచ్చును" అనిరి.

స్వామిజీతో విలేఖరుల ప్రశ్నలకు సమాధానము లిచ్చుటలో, శ్రీ యుతులు రామచంద్రరావు, బసవరాజు, ప్రాణేశాచారి, డాక్టర్ మేల్‌కోట్ గారలు కూడా పాల్గొనిరి.

మొగల్ సామ్రాజ్య పునరుద్ధరణ!

శ్రీ మాడపాటి రామచంద్రరావుగారు లక్ష్మీపురం యువజన సంఘములో జరిగిన సమావేశమున కధ్యక్షత వహించుచూ, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారు హైదరాబాదులో తిరిగి మొగల్ సామ్రాజ్యమును స్థాపింపవలెనని ప్రయత్నించుచున్నారనిరి. ఇట్టి సామ్రాజ్య చింతతోనే, నైజాంతరఫున, ఈ ఇత్తెహాద్‌వారు బందరు, గోవా, రాయలసీమ, బీరారు తమకు కావలెనని చున్నారని శ్రీరామచంద్రరావుగారనిరి.

విశాలభాషా రాష్ట్రములు

తదుపది స్వామిజీ ప్రసంగించుచూ, భారత రాజ్యాంగ విధానములో నామమాత్రపు రాచరికము ఉండవచ్చునని ఉన్నది కావున తాము నైజాం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు ఒప్పుదల చూపుచున్నామనిరి. కాని విశాలభాషా రాష్ట్రముల నిర్మాణము జరిగినచో హైద్రాబాదు సంస్థానము మూడు భాగములు కావలెను అప్పుడు ఈ నామమాత్రపు రాచరికము కూడా ఉండకపోవచ్చును. కాని అది భవిష్యద్విషయము. ప్రస్తుతము నైజాము నకు దుర్వాంఛలున్నూ, అవి సాగవు. త్వరలో అతడు దారికి రాక తప్పదు. నైజాంప్రజలు తమ రక్తముతో ప్రజాపరిపాలనను నిర్మింప నిశ్చయించిరని స్వామిజీ ఉపన్యసించిరి.

శ్రీ యన్. మహలింగఅయ్యర్‌గారు వందనము లర్పించిరి.

యథాతథపు ఒడంబడిక

శ్రీ కాశీనాథరావ్ వైద్యా అభిప్రాయము

హైదరాబాదు, డిసెంబరు 6: ఇండియను యూనియనులో చేరినయెడల హైదరాబాదు ఇండియా ప్రభుత్వమునకు లోబడియుండదు. ఏ మూడు శాఖలను భారత యూనియను హస్తగతము చేయుచున్నదో ఆ మూడు శాఖలలో హైదరాబాదు సంపూర్ణ భాగస్వామ్యము కలిగియుండును. యూనియనులో చేరకుండా ఈ ఒడంబడికను చేసికొనుటవల్ల హైదరాబాదుకు లాభములేదు. పైగా నష్టములు కలుగును.' అని హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ నాయకుడు శ్రీ కాశీనాథరావు వైద్యాగారు యథాతథపు ఒడంబడికపై వ్యాఖ్యానము చేయుచు నన్నారు.

దేశరక్షణ, విదేశాంగ వ్యవహారములు, రాకపోకలు అనుమూడు విషయములలో నిజాము సర్వ స్వతంత్రాధికారమును చేలాయింప మానిన విషయమై వైద్యాగారు ప్రస్తావించి యిట్లనిరి. ఈ మూడు శాఖల విషయమున ఇండియన్ యూనియనువారిది తుదిమాటగా నుండునని దీనికి అర్థము. హైదరాబాదు ఇండియన్ యూనియనులో చేరియుండినట్లయిన హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తులో తమ ప్రతినిధులను పంపగలిగియుండెడివి. ఈ ప్రతినిధులు భారతయూనియను విధానమును హైదరాబాదు క్షేమలాభముల కనుగుణముగా దిద్దు అవకాశముండెడిది."

"ఆంధ్రపత్రిక" ప్రతులు నిజాం పోలీసుల పథం

హైదరాబాదు, డిశంబరు 6: నేడు యిచటికి విమానంమీద చేరిన ఆంధ్రపత్రిక ప్రతులను హైదరాబాదు పోలీసువారు పరిశీలించిచూచి డక్కను ఎయిర్వేను ఆఫీసువద్దనే తమ వశము చేసికొనిరి. స్వ. వి.

నిజాం కొత్త తాత్కాలిక ప్రభుత్వవర్గం

నేడు ప్రకటింపబడును

హైదరాబాదు, డిసెంబరు 6: నిజాం ఏర్పాటుచేసిన కొత్త తాత్కాలిక ప్రభుత్వవర్గపు పేర్లు నేటి రాత్రిగాని లేదుగాని ప్రకటింపబడునని తెలియుచున్నది.

స్వ. వి.

నిజాం హిందువుల ప్రాతినిధ్య సంస్థ

హిందూ మహాసభేనట

హైదరాబాదు, డిసెంబరు 5: నిజామ్ సంస్థానములో వంటనే బాధ్యతాయుత ప్రభుత్వమేర్పరుచు కోర్కె విషయమునను, సంస్థానము భారత యూనియనులో చేరవలెనను విషయమునను సంస్థాన కాంగ్రెసువారు, సంస్థాన హిందూమహాసభవారు ఏకాభిప్రాయులై యున్నారు. ఈ కోర్కెలకు ఆధారభూతములైన ఉద్దేశ్యములు మాత్రము వేరు. ఈ కోర్కెల సంసిద్ధికి రెండు సంస్థలు తీవ్రముగా పోరాడిరి. చాలా త్యాగముచేసిరి అని హైదరాబాదు సంస్థాన హిందూమహాసభవారు వారి కేంద్రసంఘసభ ముగిసిన మీదట ప్రకటనగావించుచు చెప్పుచున్నారు.

"పై కోర్కెలుగాక, అన్ని ఉద్యోగములలో, ముఖ్యముగా పోలీసు, మిలిటరీ ఉద్యోగములలో యెవరి జనాభాకు తగిన ప్రాతినిధ్యమువారి కుండవలెనని, హిందువుల సర్వతోముఖాభివృద్ధికై, వారి క్షేమలాభములను పెంపొందించుటకు యేర్పాట్లు వుండవలెనని హిందూమహాసభవారు కోరుచున్నారు. హైదరాబాదు సమస్య బహుక్లిష్టమైన దగుటచే యితర వర్గములతో డ్వాటు లేకుండ యే ఒక్కవర్గము స్వహక్కులను నిర్వహింపజాలరు. ప్రత్యేకముగా సంస్థాన హిందువుల క్షేమలాభములను రక్షింప కంకణము కట్టుకొన్న సంస్థ ఒక్క హిందూ మహాసభయే. ఈ కారణముచేత సంస్థాన హిందువులపక్షమున మాట్లాడు హక్కు హిందూ సభవారికికలదు. హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు భారత కాంగ్రెస్‌సభకు లోబడియుండుటచే ప్రత్యేకముగా హిందువుల అభిప్రాయముగాని, మహమ్మదీయుల అభిప్రాయముగాని పార్సీల, క్రైస్తవుల అభిప్రాయముగాని ప్రతిబింబింపదు. కనుక సంస్థాన హిందువులపక్షమున మాట్లాడు హక్కు సంస్థానకాంగ్రెసుకు లేదు. హిందూమహాసభ వారితో ఆలోచించి, వారి అంగీకారము పొందినగాని హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు హైదరాబాదు ప్రభుత్వము పనికొను రీతి ఒడంబడికయు సంస్థాన హిందువులను బంధింపదు. హిందువుల హక్కులను నిల్వబెట్టుటకై హిందూసభవారు పోరాటము సాగింపదగు. సంస్థానములో బాధ్యతా ప్రభుత్వ మేర్పడవలెనను సిద్ధాంతమును, హైదరాబాదు ముస్లిమ్‌రాజ్యాంకాదను సిద్ధాంతమును భారత యూనియనులో ఆదిఅ తర్భాగమను సిద్ధాంతమును, అందరికి సమానావకాశములు గిట్టించవలెనను విషయమును అంగీకరించినగాని ఏ రాజకీయపక్షమూ హిందూమహాసభవారితో రాయబారాలు ప్రారంభింపబోలేదు." అని ప్రకటన తెలుపుచున్నది. (స్వ. వి.)

మధిరతాలూకా గ్రామాల సమస్య

బెజవాడ, డిసెంబరు 4: నిజాంసంస్థాన ఆంధ్రకాంగ్రెస్ ప్రచారశాఖవారు ఈ క్రిందిరీతిగా ప్రకటిస్తున్నారు:

నిజాంప్రభుత్వం డిసెంబరు 2 న మధిర తాలూకాలోని 7 గ్రామాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించాయన్నదీ, ఇండియన్ యూనియన్‌లో చేరగోరినవన్నదీ అబద్ధమని ఖండించారు. ఈ ఖండన సరిఅయినదికాదు. పదిరోజులక్రితం ఈ 7 గ్రామాలప్రజలు సమావేశమై, ఆ గ్రామాలను పాలించడానికై అధ్యక్షునీ, సరిపాలక సంఘాన్ని ఎన్నుకున్నారు. ప్రస్తుతం వారు స్టేటుకాంగ్రెస్ ఆజ్ఞల ననుసరించి ఈ గ్రామాలను పాలిస్తున్నారు. ఈ సందర్భంలో మధిరతాలూకాలోని, మరి ఏడు గ్రామాలుకూడా పైరీతిగానే స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన వని తెలుపుతున్నాము.

పరంగలుజిల్లా మధిరతాలూకా రెబ్బవరం, గొల్లపుడి, ధర్మాపురం మొదలగు గ్రామాలలో పోలీసులు 50 మంది హరిజనులను అరెస్టుచేసి మధిర జైలుకు తీసుకవచ్చారు. ఈ హరిజనులు వరిచేలను కోయ నిరాకరించగా పోలీసులు వీరిని నిర్బంధించినారు.

మహబూబునగరంజిల్లా మఖ్తల్‌లో, భారతయూనియన్ పతాకాలను ఎగురవేసినందుకు అరెస్టయిన వీరయ్య, తుల్జారాం మొదలగు 8 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు నారాయణపేట మున్సిఫ్‌కోర్టువారు ఒక్కొక్కరికి ఒక్కొక్క నెల కఠినశిక్ష విధించినారు.

అపురెడ్డిగ్రామంలో శ్రీ అనంతరెడ్డి మొదలగు 6 గురు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వానికి లేవీ యివ్వవద్దని హెచ్చరించారు. తత్ఫలితంగా లేవి వసూలు కాలేదు. ఇత్తెహాదుల్ముస్లిమీన్ వాలంటీర్ల దౌర్జన్యంతో వసూలుచేయాలని ప్రయత్నాలు సాగుచున్నవి. పూలమామిడి గ్రామంలో పోలీసులు స్థానిక కాంగ్రెస్ సంఘ కార్యదర్శి కెట్టె రామయ్యగారిని నిర్బంధించి జైలులో వుంచినారు. ఈ వార్త గ్రామంలో తెలియగానే 400, మంది ప్రజలు కలిసివెళ్లి తమ నాయకుణ్ణి విడిపించుకున్నారు. నారాయణపేటలో యిప్పటికి సుమారు 1000 మంది సంస్థానేతర ముస్లింలు కాందిశీకులుగా చేరుకున్నారు. వీరికి సరియైన తిండి సౌకర్యాలు లేనందున తమ స్వస్థానాలు వీడివచ్చినందుకు చాల పశ్చాత్తాపము వెలిబుచ్చుచున్నారు. ఇప్పటికి సుమారు 100 మందికి పైగా ఇండియన్ యూనియన్‌లోని తమ స్వస్థానాలకు వెళ్లిపోయినారు. మరి చాలామంది వెళ్ళిపోవుటకు సిద్ధంగా ఉన్నారు. కాని, ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌వారు వారిని భయపెట్టి పోకుండా చేస్తున్నారు.

గృహ దహనములు

హనుమకొండ, డిసెంబరు 5: గత రాత్రి ఇక్కడ నాల్గు గృహములను, గూండాలు తిసలెట్టారు. రెండు పసుపుల శాలలు కాల్చబడుటయూలాన, రెండు పాడిబర్రెలు చనిపోయినవి. ఒకఇల్లు పగానికి పైగా భస్మమయినది 10-12 వేల ఆస్తి నష్టమయినట్లుగా అంచనా వేస్తున్నారు. నస్తుల కనకయ్య, మల్లయ్య,అను వారిని గూండాలు చావమాదినారు. వరంగల్ గిర్మాజీపేటలో ఒకఇల్లు తగులపెట్టారు.

ఓరుగల్లులో విమానాశ్రయ నిర్మాణం

యుద్ధకాలంలో సగం నిర్మించి వదలివేసిన మామునూరు విమానాశ్రయమును పునర్నిర్మాణ మొనర్చుటకు నిజాం ప్రభుత్వమువారు 5 లక్షల రూపాయలు వ్యయపరుస్తున్నారనీ, త్వరలోనే విమానాశ్రయమును ఉపయోగంలో తెచ్చుటకు సన్నాహములు జరుగుచున్నవనీ తెలిసింది. యీ రోజు నిర్మాణానికి అవుసరమైన పరికరములువచ్చాయి. (స్వ. వి.)

విరాళాలు

బెజవాడ, డిసెంబరు 5: హైదరాబాదు ప్రజాసహాయక సంఘంవారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

స్టేటుకాంగ్రెస్ కార్యకర్తలు సుదర్శనరాజు, హరిమోహన్‌రెడ్డి, బాలిరెడ్డిగార్ల ద్వారా గుడిపాడుమండి, రు. 55-8-0, బుచ్చంపాడుమండి, రు. 29-0-0, నెమిలికల్లుమండి రు. 47-0-0 విరాళాలు మాకు చేరినవి

నిడుబ్రోలులోని ఇ. బి. హైస్కూలుకు చెందిన శ్రీ పి. హెచ్. శేషగిరిగారి ద్వారా రు. 79-0-0 విరాళము మాకు మనియార్డరుద్వారా చేరినవి.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

పరస్పర సమాలోచనలు

జిరపాలని లారెన్సు హామీ

లండన్, డిశంబరు 6: "దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వము యిప్పుడు పరస్పర సమాలోచనలు ప్రారంభించి తమ తమ ఆభిప్రాయాలను పోగొట్టుకోవడానికి ప్రయత్నించని కారణమేమో నాకు తెలియకుండా ఉంది." అని దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వన్యాయశాఖామంత్రి లారెన్సు యీ రోజున ఒక ప్రతికా విలేఖరితో మాట్లాడుచూ అన్నాడు. ఐక్యరాజ్యసమితి సమావేశ చర్చలలో దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి నాయకుడుగా వ్యవహరించినది యీ లారెన్సే. స్వదేశానికి మరలిపోతూ యీ యక్కడికివచ్చాడు. "ఉభయ ప్రభుత్వాలు 1927 లోను 1932 లోను తమ తమ విధానాలను వివరిస్తూ చేసిన ప్రకటనలను అనుసరించి, అవి యెలా ఆచరణలోకి వచ్చేది చూడడం న్యాయబద్ధమైనపని. ఈ ఒడంబడికలను, ఉల్లంఘించామని ఇండియా ప్రభుత్వపు వాదన. ఉభయ ప్రభుత్వాలమధ్య సంప్రదింపులు జరిగితే యిది అసత్యమని రుజువుకాగలవు. తరువాత పరిణామాలను గురించి సలహా లివ్వడం నాకు తగదు. ఇవి ఉభయ ప్రభుత్వప్రధానులకు సంబంధించిన విషయాలు."

తవుడుపై కంట్రోల్ తొలగింపు

చెన్నపురి, డిశంబర్ 7: ప్రభుత్వము వారు తవుడు ధరలపై, రపాణాపై నిషేధము, చెన్నరాష్ట్రమునకు సంబంధించినంతవరకు, తొలగింపబడినదని ప్రటించుచున్నారు.

రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఇతర ఉపసంఘాల సమావేశాలు

బెజవాడ, డిసెంబరు 6: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసమావేశం యీ నెల 20 వ తేదీన చంద్రగిరిలో జరుగుతుందని కార్యదర్శి ప్రకటిస్తున్నారు. ఈ సమావేశానికి గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, గోగినేని లక్ష్మీనారాయణ, బయ్యా సూర్యనారాయణమూర్తి, సుంకర సత్యనారాయణ, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఆంధ్రదేశ సర్వతోముఖ అభివృద్ధికి పథకాలు తయారుచేసేందుకు రాష్ట్రకాంగ్రెస్ నియమించిన ఉపసంఘాల సమావేశాలు ఈ దిగువ వివరించినరీతిని బెజవాడలో రాష్ట్రకాంగ్రెస్ భవనంలో జరుగుతాయనీ సభ్యులందరూ రావలెననీ కార్యదర్శి ప్రకటిస్తున్నారు:

నిర్మాణ కార్యక్రమ సంఘం 10 వ తేదీ ఉదయం 8 గం. కు, తెలుగుశబ్దకోశ సంఘం 12 వ తేదీ ఉదయం 8 గం. కు, వయోజన విద్యాసంఘం 12 వ తేదీ మధ్యాహ్నం 3 గం. కు, హరిజనాభివృద్ధి సంఘం 14 వ తేదీ ఉదయం 8 గం. కు వ్యవసాయకూలీ కాంగ్రెస్ పునర్ వ్యవస్థాపనసంఘం 14 మధ్యాహ్నం 2 గం.కు, ఆంధ్రజాతీయ విజ్ఞానపరిషత్తు 15 వ తేదీ ఉదయం 9 గం. కు సాంఘిక ఆర్థిక అభివృద్ధిసంఘం ఆ రోజునే 9-30 కు, ఆంధ్ర రత్నభవన అభివృద్ధిసంఘం ఆ రోజు మధ్యాహ్నం 2 గం. కు.

కాంగ్రెసు సేవాదళ నిర్మాణం

బెజవాడ, డిశంబరు 4: ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అర్గనైజరు త్రిపురాన రాఘవదాసు, రాష్ట్రసేవాదళ ప్రధానాధికారి యల్. అప్పారావుగార్లు యిటీవల రాయలసీమలో పర్యటనచేసినారు. ప్రస్తుతం నంద్యాలలో 3 దళాలుగా తర్ఫీయతు పొందుతున్న 200 మంది యువకులను ఒక కాంగ్రెసు సేవాదళంగా అభివృద్ధిచేయటానికి కర్నూలు జిల్లా నిజాం సరిహద్దు ప్రాంతాలలో జాతీయ శాంతిరక్షణ శిబిరాలు నెలకొల్పటకూ అనంతపురం జిల్లాలో 13 శిబిరాలు కడప జిల్లాలో 10 సేవాదళ శిబిరాలు నెలకొల్పుటకు ఏర్పాట్లు చేశారు.

"నిమ్నజాతీయులకిచ్చిన భూములకు పట్టా లివ్వాలి"

కృష్ణాజిల్లా ఆది ఆంధ్ర సంఘ కార్యవర్గ తీర్మానం

గుడివాడ, డిసెంబరు 1: అధికారాహారోత్పత్తి ఉద్యమముకింద సాగుకై నిమ్నజాతీయులకిచ్చిన భూములకు ఉచితంగా పట్టా లిస్తించవలసిందని ప్రభుత్వమును కోరుతూ నిన్న యిక్కడ శ్రీ పరంగి రామారావుగారి అధ్యక్షతను జరిగిన కృష్ణాజిల్లా ఆది ఆంధ్ర సంఘ కార్యవర్గ సమావేశములో తీర్మానించారు. వ్యవసాయ కూలీలకు సహకార సంఘములద్వారా గృహనిర్మాణ సౌకర్యాలు కలిగించాలనీ, చర్మకారక వృత్తివలన జీవించు హరిజనులకు సహకార సంఘాలద్వారా సౌకర్యాలు కలిగించాలనీ తీర్మానించారు.

గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సమావేశము

గుంటూరు, డిసెంబరు 1: ఈ జిల్లా గ్రామోద్యోగుల సమావేశము శ్రీ విన్నకోట సత్యనారాయణరావుగారి అధ్యక్షతను నిన్న యిక్కడ జరిగెను. పంచాయతీ బిల్లులో గ్రామోద్యోగుల ప్రాతినిధ్యమును గురించి శ్రీ దేవగ్రొజు సూర్యనారాయణరావుగారు ఉపన్యసించారు. గ్రామోద్యోగుల స్థితిగతులనుగూర్చి అధ్యక్షుడు ఉపన్యసించెను. కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగా బాపయ్యచౌదరి, కార్యదర్శిగా శిష్ట్లా శివానందంగార్లు ఎన్నికయారు.

ఫ్రెంచి కార్మిక సమ్మె

ప్రభుత్వ ప్రకటన

పారిస్, డిశంబర్ 6: ఫ్రెంచి కార్మికుల సమ్మెపరిస్థితి అదుపులోకి వచ్చిందనీ, అంతా మనుష్యులు పనిచేయటం మొదలుపెట్టారనీ, ఫ్రెంచి ఆంతరంగికమంత్రి మూడవ వేళ రాత్రి ప్రకటించాడు.

ఈ సమ్మెను 20 లక్షలమంది కార్మికులు మూడువారాలు జరిపారు. పారిస్‌లోహార్కర్మాగారాల్లో పనిచేసే 3,50,000 మంది సోమవారంనాడు పనిలోకి వెళ్లారట. వివిధ ప్రాంతాల్లోనూ చెలరేగిన కల్లోలాలు అదుపులోకి వచ్చినవి.

అమెరికన్ల వలసరాజ్యం

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టి తొలి నొక రాజకీయపక్షంగా పరిగణించామని, అమెరికా విదేశాంగమంత్రి సంహోవాగు జాన్ ఫాస్టర్ డల్స్ (సమితిలో అమెరికాప్రతినిధికూడా) గతరాత్రి చేసినప్రసంగాన్ని, ఫ్రెంచి పార్లమెంటులోని కమ్యూనిస్టులు ఈవేళ తీవ్రంగా నిరసించారు. ఫ్రెంచి ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుటకు అమెరికాకు అధికారం లేదనీ, ఫ్రాన్సును ఒక వలసరాజ్యంగా అమెరికన్లు పరిగణిస్తున్నారనీ వారు వివరించారు.

నెహ్రూ హామీ

(1 వ పేజీ తరువాయి)

మార్గం మన విజయంపైనే ఆధారపడిఉంది అని కాశ్మీర్ ప్రజానాయకుడు షేక్ అబ్దుల్లా నిన్న యిక్కడ జరిగిన పౌరసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

పరిస్థితిని పాకిస్తాన్ అళియాలకు ప్రతికూలంగా త్రిప్పగలిగామా, ప్రస్తుతం ఇండియా పాకిస్థాన్‌లలో దుర్భరావస్థకు గురియైన 40 కోట్ల ప్రజలకు విముక్తికల్పించిన వారమౌతాము. కాశ్మీర్‌లో మన విజయం ఫలితంగా, ప్రపంచంలోని అభ్యుదయ శక్తులు బలపడుతాయి.

ప్రస్తుతం పాకిస్థాన్‌నుండి జరుగుతున్న యీ దాడులు మనలను ఓడించలేవు. పారతంత్ర్యనిర్మూలనకై పోరాటాన్ని సాగించ దీక్షుకంణులైన ప్రజలను పృథివిలో యే శక్తి అడ్డుకోలేదు. మన సంస్థానం మళ్లీ సుఖ సౌభాగ్యాలతో విరాజిల్లగల రోజు త్వరలోనే రానున్నది. పగరక్షసవాలుగా సగర్వంతో తలలెత్తుకొనిఉన్న పరిసర పర్వత శిఖరాలనుచూచి, నవ్య ప్రతిఘనాశక్తిని కాశ్మీర్ ప్రజలు అలవర్చుకోవాలి. ఏ రూపంలోఉన్నా నిరంకుశత్వాన్ని రూపుమాపడానికే మనం సాగించే యీ పోరాటం. వివిధ దేశాల మహర్షులు, ప్రవక్తలు మనకు నేర్పిన గుణపాఠమిదే. పండిట్ హృదయనాథ కుంజ్రూ అబ్దుల్లాను అభినందిస్తూ, భారత ప్రజాబాహుళ్యం తమదృష్టినంతా కాశ్మీర్‌పైనే కేంద్రీకరించిందని అన్నాడు.

కాశ్మీరుజనాభా: పాకిస్తాన్ ప్రభుత్వప్రకటన

కాశ్మీర్‌లోని ముస్లిం, ముస్లిమేతర జనాభానుగురించి ప్రపంచాన్ని మోసపుచ్చడానికి, కొన్ని పత్రికలు అసత్యాలతో విషప్రచారాన్ని సాగిస్తున్నాయి. ఉదాహరణకు జమ్మూలో ముస్లిమేతరుల జనాభాయే ఎక్కువ ఉన్నదని యీ పత్రికలు వ్రాస్తున్నాయి. ఇది శుద్ధఅబద్ధంతో గూడిన కుత్సితప్రచారం. 1941 జనభా లెక్కలప్రకారం, కాశ్మీర్‌లోని ముస్లిం ముస్లిమేతరుల సంఖ్యలను ప్రచురించడం అవసరమని పాకిస్తాన్ ప్రభుత్వం అభిప్రాయపడింది. జమ్మూ రాష్ట్రంలో మొత్తం జనాభాలో ముస్లింలు 61. 35%, ముస్లిమేతరు 88. 65% కాశ్మీరులో ముస్లింలు 93. 45% ముస్లిమేతరులు 6. 55% లఢకా ప్రాంతంలో మొత్తం జనాభాలో ముస్లింలు 80% గిల్జిత్ ప్రాంతంలో 99%.

మొత్తం సంస్థానజనాభాలో ముస్లింలు 77. 11% ముస్లిమేతరులు 22. 89%

దుండగులపై ఇండియన్ సైన్యాల దెబ్బ

జమ్మూ, డిశంబరు 6: మరతుపాకులతోటి ఫిరంగులతోటి సాయుధులైన 300 మంది దుండగులు ఆఖ్నూర్ జహానగర్ ప్రాంతంలోను, ఇంతమంది దుండగులు చింగాన్ ప్రాంతంలోను ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతంలోనే అపహృతస్త్రీలు కొలగట్టబడ్డ ఆస్తిపాస్తులు ఉన్నాయట. బాటా, రాజల్ గ్రామాలలో మన సైన్యాలు దుండగులతో తలపడి వారికి విపరీత నష్టాన్ని కల్గించి తరిమివేశాయి. దేవబాటలా ప్రాంతాలలోని కారిక్‌కోట నుండి దుండగులను తుడిచిపెట్టిన పిదప మన సాయుధ గస్తీదళాలు, భగావన్ చేక్ సమీపంగా డ్రెయిక్‌వద్ద దుండగుల నెదుర్కొన్నాయి. నిరాశ్రయులైన పఠానులను వదలిపెట్టి దుండగులు పలాయనమైనారు. యూరి, పూంచ్ ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. కాని యూరికి పడమరగా దుండగుల సంచలనం ఉన్నట్లు తెలుస్తున్నది.

యూరినాషీర ప్రాంతంలో మనగస్తీదళాలు ఉధృతంగా గస్తీతిరిగాయి. పూంచ్ మిరాపూర్ జిల్లాలలో దుండగుల స్థావరాలపై రాయల్ ఇండియన్ విమానాలు దాడిచేశాయి.

పూంచ్‌రంగంలో, స్థానికప్రజల మనోనిబ్బరాన్ని, ఇండియన్ సైన్యాల స్థైర్యాన్ని చెదరగొట్టడానికి, బర్మా అరణ్యయుద్ధ పుయెత్తులకు సకలుగా దుండగులు యెత్తులు వేస్తున్నారు. శత్రుసుశాలువచ్చి, విపత్తులేకుండా సైఫ్లిగ్‌తోటి పాట్ తుపాకుల కాల్పులు జరుపుతూ భయాన్ని వ్యాపింపచేయడానికి ప్రయత్నిస్తున్నాయి.

చైనా విమానం కూలి 10 మంది మరణం

షాంఘే, డిసెంబరు 7: సలఖైమంది ప్రయాణీకులతో వస్తున్న ఒక చైనా విమానం నిన్న సాయంత్రం చుంకింగ్ వద్ద ఇంజన్ చెడి కూలిపోయినందున 10 మంది మరణించారు. మిగతావారందరికీ గాయాలు తగిలినవి. గాయపడిన వారిలో 10 మంది ప్రమాదావస్థలో వున్నారు.

గాంధీజీ శపథం

(1-వ పేజీ తరువాయి)

నికి పూనుకొన్న పాకిస్థానే. హిందువులు సిఖ్కులు పాకిస్థాన్ దుష్కృత్యాలకు ప్రతీకారం మాత్రమే చేశారు. ఈప్రతీకారచర్యలను వీ

రైల్వేలు మీ సహకారమును కోరుచున్నవి

గుడ్సు, పార్శెళ్ల కన్‌సైన్‌మెంట్లు

మార్కింగులు: పోతమార్కులు, లేబిల్సు, ఇతర అడ్రసులు, పాకేజీలనుండి తొలగించవలెను...ప్రతి పాకేజిమీద పంపించేవారి పేరు, ఇనిషియల్సు లేదా ప్రైవేటు మార్కులు మార్కు చేయవలెను...పూర్తి వాగన్ లోడ్లు అయినచో, పాకేజీలలో కనీసం 10% కైనా మార్కు చేయవలెను...ఒక మార్గంగా పైకిపోయే బరువులకు ప్రతి పాకేజిపైన మార్కు చేయడం ముఖ్యావసరం.

PACKAGES — హాండిల్ చేసేప్పుడూ, రవాణాలో మూటకొన గలిగిన గట్టి పరికరములతో ప్రతి పాకేజి జాగ్రత్తగా ప్యాక్ చేయవలెను.

LABELS — మంచిరకపు జిసరులో పాకేజీలపై లేబిల్సు అంటించవలెను. తోలు, లోహము, కొయ్య లేబిల్సు గట్టి ట్వయినుతోగాని, లేపుతోగాని ప్యాకేజీలకు కట్టుట మంచిది. పోతపామాములు, ఇనప కడ్డీలు, లోహపు ట్యూబులు, రేకులు వగైరాలపై, లేబిల్సు తీగతో కట్టవలెను.

PIECE GOODS CONSIGNMENTS — సిల్కు, గుడ్డలు, దుప్పట్లు వగైరాల మూటలపైప్రైవేటు, రైల్వే మార్కులు వేయుటకు వీలుగా ఒక తెల్లని గుడ్డపేలిక కుట్టవలెను.

ADDRESSES — చేరవలసినవారి పేరు, గమ్యస్థానము, రైల్వే పేరులు, ఇంగ్లీషులో విడి అక్షరములతో, అన్ని పాకేజీలపైన స్పష్టముగా అడ్రసు వ్రాయవలెను. జాగ్రత్తలోసం, చేరవలసిన వారిపేరు, అడ్రసు పాకేజీలోపలగూడ మంచవలెను. పాకేజీలపై మార్కులు పోయినా, తారుమారైనా వెంటనే గుర్తుపట్టి సరిగా రవాణాచేయుటకు ఈ పద్ధతి సహాయకారిగా వుంటుంది.

సరిగా అందకపోవడానికి, రవాణాలో పోవడానికి, చెడిపోవుటకు పరిగాలేని మార్కింగులు. ప్యాంగుల్లా ముఖ్య కారణాలని జ్ఞాపకముంచుకోండి.

మీకు తోడ్పడుటకు మాకు సహాయంచేయుండి

ఈస్టు ఇండియన్ * అస్సాం * బెంగాల్ నాగపూర్ రైల్వేలు.

ఇండియా ప్రభుత్వము

డిస్పోజల్సు

టెండరు నోటీసు.

వెంకటూరులోని ఎం. టి. కాల్వేజి డిపోలో వున్న కుమారు T. 70-1-1-4 సీసపు కడ్డీలు కొని తీసుకొనిపోవుటకు డబుల్ కవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వైవ వ్రాయవలసినది :— ... టెండరు నెం RCM-Sal-1/87212-47.

అమ్మరు గడువు తేది :— ... 18-12-47 సాయంత్రము 4 గంటలు.

టెండరు బహిరంగముగా తెరవు తేది ... 19-12-47 ఉదయము 11 గంటలు.

ఒక్కొక్క Cwt కు రిజర్వు ధర రు 40/-.

10 టన్నులు లేక అంతకు పైమొత్తములకు రిజర్వు ధరకన్న అధికముగా వచ్చిన ఆఫర్లు మాత్రమే ఆలోచించబడును.

అంగీకారమునకు ఆఫరు తెరచియుంచబడు తేది : 18-1-1948.-

ధరావతు సొమ్ము : ... టెండరు విలువలో 10% తక్కువగాని సొమ్మును ఇండియన్ బ్యాంకులో గాని, రిజర్వు బ్యాంకులో గాని, గవర్నమెంటు ట్రెజరీలలో గాని రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మద్రాసువారి పేర, కట్టి, ఆ చలానా లేక రశీదు టెండరుతో గూడ జతపరుపవలెను.

ఫారము Con 117 లోని మరకుల ప్రకారము అమ్మకములు జరుగును. సదరు ఫారములు అన్ని డిస్పోజల్సు ఆఫీసులలోను చూడవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారికి రెండు టెండరు ఫారముల పెట్టు 1-కి రు 5/-లు చొప్పున నగదు గాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి మొత్తముల సెట్టు, టెండరుదారులకు ఇన్‌స్ట్రక్షన్సు అమ్మకపు మరకులు వగైరాలుకలిగిన ఖాళీ టెండరు ఫారములు బడయవచ్చును. లేదా ఆఫీసుపనివేళలలో వచ్చి చూడవచ్చును. టెండరు గుడుసు వాపసు యివ్వబడదు. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు.

ఈ ఆఫీసుకు దరఖాస్తుచేసి, స్థలమువద్ద స్టోరులను పరిశీలించుకొనుటకు పర్మిట్లు బడయవచ్చును. ఈ ఆఫీసులో శాంపిల్సు కూడ చూచుకొనవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎన్‌స్లనేడ్, మదరాసు.



'స్త్రీలు విజ్ఞానవతులైనగాని జాతి విజ్ఞానవంతం కాదు'

రాష్ట్ర మహిళా మహాసభలో శ్రీ కొండా పార్వతీదేవిగారి ఉద్ఘాటన

విద్యావతులైన స్త్రీల కర్తవ్యాల వివరణ

బెజవాడ, డిసెంబరు 6: ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం 18 వ మహాసభ శ్రీమతి కొండాపార్వతీదేవిగారి అధ్యక్షతను నేడు ప్రారంభమైంది.

శ్రీమతి పార్వతీదేవిగారు ఇల్లాఉపన్యసించారు:

మన మాతృభూమి పరపాలన నుండి విముక్తిబడసినది. ధరణిమాత దాస్యశృంఖల విమోచనకై ఆత్మార్పణ మొనరించిన సోదర సోదరీలకు జోహారు లర్పించుచున్నాను. లోకమునకంతకు ఆదర్శమైన అహింసామార్గమున స్వాతంత్ర్యసంగ్రామము నడిపించుటయేగాక, అసూర్యంపశ్యలై అంతఃపురములందుండు నారీమణులను సహితము స్వాతంత్ర్యోద్యమమున పోరాడు ధైర్యసాహసవతులనుగా జేసి, మనమధ్యనుండి నేటికిని శాంతిస్థాపన నిమిత్తము నిరంతరము కృషిచేయుచున్న మహాత్మాగాంధీగారికి కృతజ్ఞతాభివందనము లర్పించుటలో మీరందరు నాతోడ ఏకీభవిస్తారని తలచుచున్నాను.

మనము స్వాతంత్ర్యము పొందినారమను సంతోషమును భంగముచేయుచున్న హిందూ మహమ్మదీయ పోరాటము, అందుస్త్రీలు, బిడ్డలు ఘోరహత్యలకు లోనగుచున్న విధానము హృదయవేదనను కలిగించుచున్నది. గావున సహజమృదుల స్వభావలైన స్త్రీలు ఉభయపక్షముల వారును కలసి స్నేహముతేర్పడి, సఖ్యత కొరకును, శాంతిస్థాపనకును ప్రయత్నించిన ఫలము చేకూరగలదని విశ్వసించుచున్నాను.

ప్రపంచంలో దేశదేశములమధ్య జరుగు తగవులను పరిష్కరించుటకును, శాంతిని స్థాపించుటకును ఐక్యరాజ్యసమితి వారు ఘనుకొనియున్నారు. ఇందు పాల్గొనుటకు స్త్రీలకుకూడ అవకాశమివ్వబడినది. మన దేశమునుండి శ్రీమతి విజయలక్ష్మి పండిట్. శ్రీమతి హంసా మెహతా, శ్రీమతి మరీఫ్ హమీద్‌అలీ మొదలగు నారీరత్నములు ఆ సంస్థపక్షమున జరిగిన సభలకు వెళ్ళియుండిరి. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారికిని, జనరల్ స్మట్స్‌గారికిని జరిగిన వాదవివాదము మీరందరు ఎరింగియే యున్నారు. ప్రపంచములో స్త్రీలు సగముకంటెను హెచ్చుగా నున్నారు గనుక, ఆ సంస్థయొక్క విషయములు, స్త్రీలకు కూడ సంబంధించినవి కాగలవు. గనుక, ఈ సంస్థ విషయమై ముఖ్యముగ పేర్కొనవలసి వచ్చినది. మన సంస్థలన్నియు ఐక్యరాజ్యసమితివారు చేయు కార్యక్రమము పరిశీలించి మన సర్వతోముఖాభివృద్ధికై దారి చూపునట్లు చేయుటకును, ప్రస్తుతము లేకెత్తుచున్న పరస్పరవిద్వేషముల బాపుటకు యత్నించునట్లు చేయవలెనని కోరుచున్నాను.

అంతర్జాతీయ మహిళా సంఘమును, ప్రపంచమందలి స్త్రీల సమస్యల పరిష్కరించుటయు, లోకములో శాంతిని నెలకొల్పుటయు ఆశయములుగా గలిగి, 23 సంవత్సరముల నుండియు పాటుపడుచున్నది. గత సంవత్సరము ఆగస్టు మాసములో స్విజర్లాండులోని ఇంటర్‌లాకను నందు జరిగిన సదుపాలన అంతర్జాతీయ మహిళామహాసభకు, అఖిలభారత మహిళా సంఘ పక్షమున మనదేశమునుండి విజయనగరం రాణీ శ్రీమతి విద్యావతి దేవిగారును నేను ప్రతినిధులముగా వెళ్లు అవకాశము కలిగినది. ఆ సంఘమువారు మనదేశీయులు, ఆ సంఘమందు ఎక్కువమంది సభ్యులుగా చేరుటయందు ఆసక్తి చూపుచున్నారు. ఆ సంస్థపక్షమున వార్తాపత్రిక ఆంగ్లభాషయందు వెలువడుచున్నది. సభ్యులుగా చేరిన ప్రపంచమందలి స్త్రీలను గూర్చిన విషయములను తెలుసుకొనుటకు అవకాశం కలుగును. గాన మనవారును అందు సభ్యులుగాచేరి లోకవిషయజ్ఞానము నార్జించి, విశాలహృదయముతోడ లోకమందలి సోదరీలయొక్క అభ్యుదయమునకును తోడ్పడెదరని ఆశించుచున్నాను.

అఖిలభారత మహిళాసంఘమువారు మనదేశ స్త్రీల సర్వతో ముఖాభ్యున్నతికై 21 సంవత్సరములనుండి కృషిచేయుచున్నది. ఇప్పుడు దేశమందన్నిప్రాంతములందును 80,000 ప్రాథమిక సభ్యులును, 41 శాఖలును, 180 ఉపశాఖలును కలిగి అభివృద్ధి చెందుచున్నది. కేవల స్త్రీజనోపయోగకరమగు తీర్మానములు తీర్మానించుటయే గాక, నిర్మాణ కార్యక్రమము నడిపించుటయందును గ్రహించుచున్నది. స్త్రీలను గృహకృత్య నిర్వహణమందు నిపుణులనుగా తయారుచేయు శిక్షణయిచ్చుచున్న ఢిల్లీయందలి లేడీ ఇర్విన్ కళాశాల బెంగాలురాష్ట్ర మందలి శిశుగృహములు బొంబాయిరాష్ట్రమందు నడిపించుచున్న గ్రామవైద్య చికిత్సావిధానము ఇందులకు నిదర్శనము. బొంబాయి రాష్ట్రమందు అశోక అక్బరువాన్ అను కొటారు బండిలో అవసరములగు ఔషధములు తీసుకొని, ఒక స్త్రీ డాక్టరు, నర్సు బయలుదేరి గ్రామగ్రామమునకు వెళ్లి గర్భిణీ స్త్రీలకు బాలయు చికిత్సచేయుచున్నారు. ఇటీవల సంభవించిన దుర్భరమైన బెంగాలు కఱువుసమయమం దెంతయో సేవజేసినారు.

అఖిలభారత మహిళాసంఘమున కుశాఖ అయిన ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘము జిల్లాలయందలి కార్యదర్శినుల కృషిచేత గత 8 సంవత్సరములలో, కేవలము పక్కిపోయిన, సంస్థ అభివృద్ధికి తీసుకొనిరాబడిన దని చెప్పుటకు సంతసించుచున్నాను. ఈ సంవత్సరము 6000 ప్రాథమిక సభ్యులును, 10 జిల్లాశాఖలును, 30 తాలూకా ఉపశాఖలును కలిగి అఖిల భారత మహిళా సంఘమువారి ఆదేశానుసారము కార్యక్రమము నడిపించుటయేగాక, గుంటూరునందు సీతారామ మహిళా విద్యాలయమును, అల్లూరునందు ప్రసూతి చికిత్సాలయమును, కొన్ని గ్రామములందును పట్టణములందును హిందీ, తెనుగు, వయోజన విద్య నేర్పుటకు తరగతుల నేర్పరచియు, పడికించుట, లేసులు అల్లించుట మొదలైన చేతిపనులద్వారా జీవనోపాధిలేని స్త్రీలకు జీవనోపాధి కలిగించుచూ, కృషిచేయుచున్నది. కాని ఇంకను ఎంతో కార్యక్రమము నడిపించవలసియున్నది. ముఖ్యముగ ప్రతి జిల్లాకు ఒక మోటారుబండి నేర్పరచుకొని స్త్రీ డాక్టరు, నర్సుతో కూడ గ్రామగ్రామముల వెళ్ళి అచ్చటి స్త్రీలకు ప్రసూతి సౌకర్యములు కలిగించుటతోపాటు, వారికి పరిశుభ్రత, ఆరోగ్యవిధులు, వైజ్ఞానిక విషయములను, యక్షిణీలాంతరు (మాజిక్ లాంతర్) ద్వారా బోధించుట అత్యవసరముగా నున్నది. స్త్రీలు విజ్ఞానవతులైనగాని జాతి విజ్ఞానవంతమగు కాజాలదు. మనదేశము ఇతర నాగరక దేశములతోడ సమాన ప్రతిపత్తి పొందవలెనన్న మనదేశ స్త్రీలలో వైజ్ఞానికాభ్యుదయ మెంతయేనిఅవసరము.

ప్రస్తుతము దేశములలో కలహముల మూలకమున అశాంతి వ్యాపించియున్నది. చైనా, పాలస్టయినా, ఇండోనీషియా దేశములలోని ప్రజలుపడు బాధల వర్ణనాతీతములు. మనదేశమందు పంజాబుప్రాంతమునందు, పాకిస్తాన్ మార్గమున వచ్చిన దుండగీడులు, కాశ్మీర్ దేశమునుఘట్టడించి కలిగించిన ఘోరదురంతములు, హృదయ విదారకములుగ నున్నవి. మనకు సమీపములోనున్న హైద్రాబాదునందలి ప్రజలు విపరీతములగు కష్టములకు లోనగుచున్నారు. మత జాతి దురభిమానములు రేకెత్తి యెడల, వాటి విషజ్వాలలు నలుదిశల వ్యాపించును. ప్రతి కలహమందును ముఖ్యముగ స్త్రీలు, బిడ్డలు ఆహుతి అగుచున్నారు. ప్రతి స్త్రీ తన ఆత్మగౌరవము నిలువబెట్టుకొనుటకు ఆత్మరక్షణోపాయముల నేర్చుకొనవలసిన అవసరమును గ్రహించవలెను. అసాధారణ సమయములందేగాక దైనిక జీవితమందును, స్త్రీ తనను తాను రక్షించుకొనుటకు శక్తి సామర్థ్యములు కలిగియుండుట అవసరము. నేను దూరపు వెళ్ళినప్పుడు అర్ధరాత్రియందు, సందుగొందులయందు సహితము స్త్రీలు నిర్భయముగను, స్వతంత్రముగను, సంచరించుట చూచినప్పుడు నాకు సంతోషమును, ఆశ్చర్యమును కలిగినది. నాదేశ స్త్రీలు ఎన్నటికి ఇట్టిస్థితికి వచ్చెదరాయని తోచినది.

ముఖ్యముగా మనదేశమందు పట్టణములోని స్త్రీల విషయము చూచిన చాల శోచనీయముగనున్నది. నాగరికత యనే భ్రాంతిలో పొరుపుహర్యాలకముగా దుర్బలులగుచున్నారు. తమ తమ గృహకృత్య నిర్వహణమునందు సహితము అసమర్థులగుచున్నారు. అపాయము రానున్నదన్న బిరికితనముతో తల్లడిల్లిపోవుటతప్ప కర్తవ్యము నెఱుంగలేకయున్నారు. ఇట్లు సుకుమారముగ నుండుటచేత ఆరోగ్యము నకు సహితము భంగము కలుగుచున్నది. కావున గృహములందు అవసరములకు నిత్యకృత్యముల నెరవేర్చుటకు సమర్థులగుటయే గాక విపత్సమయములందు సహితము ఆత్మరక్షణ చేసుకొనుటకు తగిన ధైర్య సాహసములు కలిగి, తమకు ఆపాయము కలిగించువారి నెదుర్కొనుటకు వలయు సాధనముల వినియోగించు సామర్థ్యము కలిగియుండుట అవసరము. గావున ఆత్మరక్షణ శిక్షణనిచ్చుటకు శిక్షణశిబిరములను, స్త్రీల ఆరోగ్యాభివృద్ధి మనోవికాసము కలిగించుటకు ఆటలాడుటకు విశాలమగు క్రీడాస్థలములను, ప్రతిపట్టణమందున ఏర్పరచుటకు మహిళా సంఘములు గట్టి కృషిచేయవలెనని కోరుచున్నాను.

సంస్కరణలు

భారతదేశచరిత్రలో నూతనయుగము ప్రారంభమయినది. రాష్ట్రప్రభుత్వముల వారు శాసనసభలలో అనేకవిధములగు చట్టములను చేయుచున్నారు. స్త్రీలకు సంబంధించిన బిల్లులు కొన్ని ప్రవేశపెట్టబడినవి. బొంబాయి రాష్ట్రమందు బహుభార్యా నిషేధబిల్లు ప్యాసైనది. అక్కడనే వివాహ విషయములో వయస్సు తారతమ్యమును గూర్చిన బిల్లుకూడ ప్రవేశపెట్టబడినది. కేంద్రశాసనసభలో హిందూధర్మశాసన క్రోడీకరణ ప్రణాళికను కొలదికాలములో విచారణలోకి తీసికొని రాబోవుచున్నారు. మద్రాసు శాసనసభలో దేవదాసీబిల్లు ప్యాసైనందుకు మనమందరము సంతోషించవలసియున్నది. కాని శ్రీ కాళేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన బహుభార్యానిషేదబిల్లు వీగిపోయినందులకు విచారించవలసియున్నది. స్త్రీల సమస్యలకు సంబంధించిన విషయములలో ఉదారులగు పురుషులు, స్త్రీలకు సౌకర్యములను కలుగజేయుటకు ప్రయత్నించుచున్నారు. అందులకు మనము కృతజ్ఞులము. కాని సంపూర్ణముగ స్త్రీల సమస్యల పరిష్కారమునకును, చట్టముల ప్రవేశపెట్టుటకును, స్త్రీలు రాజ్యాంగనిర్మాణము లందు పాల్గొనినగాని ఫలము చేకూరజాలదు; నూతన రాజ్యాంగనిర్మాణపద్ధతి ననుసరించి, వయస్సునుబట్టి ఓటు అధికారము రాబోవుచున్నది. గావున ఓటును క్రమముగ ఉపయోగించునట్లు ప్రబోధించుటయును, సమర్థులగు స్త్రీలు ఎక్కువమంది శాసనసభలకు అభ్యర్థినులుగా నిలచునట్లు చేయుటయు అత్యావశ్యకము.

బిల్లుల విషయమందును యోచన ఉపయోగించుట అవసరము; బిల్లులు దురుపయోగపడకుండునట్లు చూడవలయును. విడాకులచట్టము కావలెనని తీర్మానించుచున్నాము. కాని తప్పని సరియై, అనివార్య సమయములందే విడాకులచట్టము ప్రయోగము చేయునట్లు బిల్లు ప్యాసుచేయుట ఉచితము. అట్లుకాకున్న స్త్రీలకేగాక బిడ్డల క్షేమమునకుకూడ భంగము కలుగుచున్నది. స్త్రీల ఆస్తిహక్కుల విషయమై ఇంతవరకు చట్టములు చేయబడి యుండలేదు.

కేవలము స్త్రీల ఆస్తిహక్కుల విషయమేగాక ఉద్యోగ విషయములందును ఆందోళనచేయుట అవసరముగా నున్నది. స్త్రీయని త్రోసివేయక, విద్యాయోగ్యతలు, శక్తిసామర్థ్యములు గణించి, అన్ని శాఖలలోను ఉద్యోగములకు అవకాశము ప్రభుత్వము వారు కల్పించవలయును. ఇతర దేశములలోని స్త్రీలు, పోస్టు, టెలిగ్రాఫ్, రైల్వే, రేడియో మొదలగు శాఖలయందు ఉద్యోగీయులుగా నుండుటయేగాక బస్ కండక్టర్లుగాను వైమానికులుగా కూడ పని చేయుచున్నారు. తగిన పోత్సాహము, అవకాశమిచ్చిన మన దేశీయులును సమర్థతతోడ నిర్వహించ గలరనుటకు సందియము లేదు. మన జాతీయ ప్రభుత్వమువారు స్త్రీలకు యోగ్యతనుబట్టి అన్ని ఉద్యోగము లిచ్చుటలో వెనుదీయరని విశ్వసించుచున్నాను.

మనదేశములో రాజ్యాంగ విధానమందు ఎక్కువ స్వాతంత్ర్యము రాబోవుచున్నది. గ్రామ పునర్నిర్మాణముచేసి ఏ గ్రామమున కా గ్రామమే స్వయంపోషకముగా నుండునట్లు చేయబడును గాన స్త్రీడాక్టర్లు, కాంపౌండర్లు, నర్సులు, (శానిటరీ ఇన్స్పెక్టర్లు) పరిశుభ్రత విషయిక తనిఖీదార్లు, చేతిపరిశ్రమ నేర్పు ఉపాధ్యాయినులు, చాలమంది కావలసియున్నారు. ఇప్పుడు మనదేశమందు నడపబడుచున్న విద్యా విధానమందును మార్పులు గలిగించి దేశ పరిస్థితుల ననుసరించి మన కనుకూలమగు క్రొత్త శిక్షాపద్ధతిని ఏర్పాటు చేయవలసియున్నది. ముఖ్యముగ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాశిక్షణ సమగ్రముగ అమలులోకి రావలెను. ప్రభుత్వమువారు ప్రతిపట్టణమందును ఉన్నతవిద్యాలయములు నెలకొల్పవలెను. స్త్రీలకు ఇతర శిక్షణతోపాటు గృహనిర్వహణ శాస్త్రము, లలితకళలు, శిశుపోషణము మొదలగునవి పాఠ్య క్రమములో చేర్చవలెను.

మనదేశములో గృహకృత్య నిర్వహణము నందును, బిడ్డలను పెంచుటయందును కొంత న్యూనతభావము ఏర్పడియున్నది. కేవలము మేము ఇందులకై పుట్టినామా యని తమ జీవితము గర్హించుకొను చందుటకు చూచుచున్నాము. నిజముగ యోచించిన వారి కర్తవ్యము మహోత్కృష్టమైనదని తోచగలదు. మహోదారమును, త్యాగగుణమును గల తల్లి నడవడియే లేకున్న, సృష్టిక్రమమే లోపభూయిష్టమగును. సృష్టిక్రమమున కాధారభూతమైన మాతృరూపమున నున్న స్త్రీ బాధ్యత, కర్తవ్యము అత్యుత్తమమైనది. ఆ బిడ్డలను పెంచి వారిని తయారుచేయవలెననిన అట్టి వారిని తయారుచేయగల శక్తిమంతురాలు కాగలదు. కాన స్త్రీల ముఖ్యకర్తవ్యములలో గృహకృత్యనిర్వహణమును, బాల్యశిక్షణయందును గావున, కావలెనని తీర్మానించుచున్నాను.

పై ఆశయములన్నియు నెరవేరవలెనన్న మనము చక్కగా నాలోచించి తగిన కార్యక్రమము నేర్పరచుకొనవలెను. బాగుగాయోచించి మన అభ్యుదయమునకై కృషి చేయవలయును. ఒక సంస్థ అభ్యున్నతిగాని, పతనముగాని ఆ సంస్థ సభ్యుల శక్తి సామర్థ్యములమీద ఆధారపడియుండును. మన రాష్ట్రమందు నడిపించవలసినంత కార్యక్రమమును మనము నడిపించుటలేదు. మన సోదరీలనేకులు తమ అమూల్యమగు సమయమును వ్యర్థమగు కబుర్లతో గడుపుకొందురు. అట్లుకాక సార్థక విషయములందు గడిపిన ఎంతయో పని చేయవచ్చును. అదియునుగాక కుటుంబభారము లేని సోదరీలును ఎందరోగలరు. వారందరు ముందుకువచ్చి తోటి సోదరీల అభ్యుదయమునకై ఉదారాశయముతోడ సేవజేయవలసిందిగా కోరుచున్నాను. "ఉద్యమే సహి నిర్వృతి కార్యాణి సమనోరథైః" అనునట్లు కృషిచేత ఫలితము సమకూరును గాని, కేవల తీర్మానముల తీర్మానించుటవలన ప్రయోజనము లేదు.

బిడ్డలకు స్తన్యపానము

బిడ్డలకు స్తన్యపానము భావి ఆరోగ్యమునకు పునాది. పోతపాలు అనగా కృత్రిమమైన శరీరపు పెరుగుదల. అందువల్ల నరములకు సరియైన పుష్టియుండదు. వింతోలా నేర్పించినచో, యిద్దరు బిడ్డలకు 6 మొదలు 8 నెలల వరకు పెంచగలుగుటకు తగినంత తీరవచ్చుయనును.

ఉబ్బసం మందు

చిత్రకోట అల్పతరపు ఆయుర్వేదవారి (రిజిస్టర్డు) 27-12-47 పొర్ణమినాడు ఒక మోతాదు ఉచితముగా ఉచితముగా పూర్తిగా వయస్సువున్నంది తాలూకు యిష్టులో వ్రాయుడు.

Sri 108 Guru Mahraj Kalikamliwa'e
Aurvedashram, P. O. Chitrakot, U.P.

వసంతకుసుమాకరం

మధుమేహము, రాతపగుళ్లు, జీర్ణ సుఖవ్యాధులకు అమృతము.

విదేశములయందు నా ఔషధము వాడి ప్రఖ్యాతి గాంచినది. 1 కు రు 25/-

పూర్ణ చంద్రోదయము

తీయ, శుక్లనష్టము, మేహ ఉదుకులకు; బంగారము కలసియున్నది. 1 కు రు 20/-

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.

వారంతా అనేది ఒక్కటే!

ఈ ఋతువులో గూడ తిరిగి మా కాతాదారులకు లాలిమ్లీ సరకులు లభించునని కొన్ని వారముల క్రిందట ప్రకటించియున్నాము. దేశములో అన్ని ప్రాంతములనుండి జాబులు, టెలిగ్రాములు లెక్కకు మించి వచ్చినవి. ఇంతకూ వారంతా అనేది ఒక్కటే. "మాకు లాలిమ్లీ సరకులు కావాలి."

దరిమిలా గవర్నమెంటువారు 1947 పులెక్ గుడ్సు కంట్రోలు ఆర్డరు జారీచేసినారు. దానిచే మేము ప్రజలకు లాలిమ్లీ సరకును ఇదివరకు ఉద్దేశించినంత ప్రమాణంలో సరఫరాచేయుటకు వీలులేకుండ పోయినది. ఈ విషయము మా మిత్రులకు కాతాదారులకు తెలియచేయుట ఆవశ్యకమని తలచుచున్నాము. సరఫరా పరిస్థితులు అభివృద్ధి కలుగువరకు ఓపిక పట్టవలసినదిగా, వారిని కోరుచున్నాము.

స్వెటరులు * వర్సెటెడులు * లోహీలు * అల్లిక దారాలు * ప్రయాణం రగ్గులు * దుప్పటులు * కుట్టిన దుస్తులు మొదలైనవి.

LALIMLI PURE WOOL FABRICS — TRADE MARK

లాలిమ్లీ పులెక్ మిల్స్, కాన్పూర్.

మార్గో

'ఉష్ణ ప్రదేశములకు ఆదర్శమైన సబ్బు'

మార్గో సబ్బును నిత్యము వాడుచున్నయెడల చర్మము మృదులపడి, లేతగా నుండును ఇంతేకాకుండ, మొటిమలు, మచ్చలు, దద్దుర్లు, ఉష్ణ ప్రదేశములలో నుండు వారికి తరుచుగా కలుగుచుండు తదితర చర్మ వ్యాధులేవియును మీ తోలికి రావు. ఉష్ణ ప్రదేశములకు మార్గో ఆదర్శమైన సబ్బు.

ఇదియొక్కటే అసలు వేపనూనె సబ్బు

CALCUTTA CHEMICAL

J.H.C. 1

రంతి: 'ART' తిరుచినాపల్లి.

ఆభరణాలకు శ్రేష్టమైనది.

ఆర్టు స్పెషల్ వజ్రములు

Manufacturers:

(రిజిస్టర్డు)

ట్రిచీ ఆర్టు డైమండ్ వర్క్సు

ప్రొప్రయిటరు: వి. వి. రామయ్యర్,

130, పెద్ద సౌరాష్ట్రి వీధి, తిరుచినాపల్లి.



బిటాలాక్సు

(చాకలెట్ పేది బిళ్లలు)

మలవిరేచనౌషధము ఇది చాకలెట్ పేది బిళ్లలు. మలవిరేచనము కలిగించి మలబద్ధతను పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును. పొట్లం 2 బిళ్లలు 1 అణా. అన్నిచోట్లదొరకును.

Stockists: M/s. DADHA & Co, P. T. Madras.

Manufactured by:

BOMBAY TABLET MFG, Co.,

P. O. Box 2092, BOMBAY 2

గ్లికోటిన్-టెర్బ్-వసాకా

MLAM

కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠు కు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి

మా ఔషధరాజములే!!

క్రొత్తగా ఆమ్ముపేరుబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము!

రెడ్డి & కో., ★ H. O. గోపాలపురం (రిజిస్టర్డ్) (వయా) తణుకు, తూ. గోదావరిజిల్లా

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ ★ వాల్తేరు ★ కటక్ ★ సికింద్రాబాద్

గాంధినగరం R. S. బిస్వబజార్ 3500 కింగ్సువే

నెల్లూరు ★ ఫజల్‌నగర్

కాపువీధి. గోరఖ్‌పూర్.

చెవుడు

"చెవుడు పోగొట్టువిధి" చెవుడుగాని, చెవిపిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టును ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలముమంది ఉన్న చెవుడైనను, నిస్సంశయముగ పోవును చెవిటివారుస్వస్థముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, వరములవలనగాని, గొంతువలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు చిరకిడిక్రి శాశ్వతముగ సుందరమగు ఈ ఔషధముచే మేమువేలు చెవిటివారు బాగుగా చివ గడ్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అపొలో అంకు కంపెనీ, 286, వైనాతారురోడ్డు, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, No, 7, Thambu Chetty Street G T. Madras.

వస్త్రం, నూలుఎగుమతిపై పన్ను విధించే బిల్లుకు కేంద్రశాసనసభ ఆమోదం

విద్యుచ్ఛక్తి సప్లయి కంట్రోల్ బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, డిశంబర్ 6: ఈ వేళ అధినివేశ శాసనసభలో అదనపు ఆర్థిక విషయాలపై ప్రభుత్వానైఖరిని నిర్దేశిస్తూ ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన బిల్లు ఆమోదించబడ్డది. దానిని అనుసరించి, నూలు, వస్త్రాల ఎగుమతులపై పన్ను విధించటానికి శాసనసభ ఆమోదించింది. ఇండియానుంచి ఎగుమతిఅయ్యే ప్రతి చదరపు గజం గుడ్డకూ నాలుగు అణాలూ, ప్రతి పౌను నూలుకూ 6 అణాలూ పన్ను విధించబడుతుంది. చేనేత పరిశ్రమల రక్షణ రాష్ట్ర ప్రభుత్వాలే చేసేందుకు ఎక్కువ అవకాశం వున్నదని ఆర్థికమంత్రి అన్నాడు.

దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ వున్న విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలను సమన్వయంచేసి, వినియోగంలో మూబరా, అక్రమం మొదలైనవి లేకుండా చేసేందుకు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి గాడ్గిల్‌గారు ఒకబిల్లును ప్రతిపాదించారు. దానిమీద చర్చ జరుగుతున్నది.

సప్లిమెంటరీ ఆర్థిక బిల్లు

ఈ సప్లిమెంటరీ ఆర్థిక బిల్లును ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి షణ్ముఖం చెట్టిగారు ఈ విధంగా ప్రసంగించాడు:

"మన దేశంనుంచి గుడ్డలు ఎగుమతి అయే దేశాలలో చెలామణిలో వున్న ధరలకన్నా, మనదేశంలో అమ్మల్లోవున్న కంట్రోలు ధరలు చాల తక్కువ. ఈ వ్యత్యాసంవల్ల వచ్చేలాభం దళారులే అనుభవిస్తున్నారు. వీరి నీవిధంగా అనుభవించనీయటం న్యాయంగా లేదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎగుమతి అయ్యే ప్రతి గజం గుడ్డకూ 4 అణాలు, ప్రతి పౌను నూలుకూ 6 అణాలూ పన్ను విధించటానికి నిశ్చయించింది. దీనిని కొన్నాళ్లవరకూ పరీక్షించి అవసరమయితే, ధరలను పట్టి పన్నులను మార్చే ప్రయత్నంచేస్తాము.

మతక రకం గుడ్డలమీద ఇంతపన్ను వుండకూడదని ప్రతిపాదించారు కాని ఈపన్ను వేయటంవల్ల మతరకరం గుడ్డల ఎగుమతులు తగ్గవని నాకు తెలిసింది."

పత్తి అభివృద్ధికై పరిశోధన

మాడభూషి అనంతశయనంగారు ఈ విధంగా సూచించారు: మనకు పొడుగు పింజపత్తి చాలా తక్కువగా ఉన్నది. జర్మనీలో పొట్టి, మధ్యరకం పింజపత్తి కలిపి చాలా సున్నితమైనబట్టను చేశారు. అటువంటిదే మనదేశంలో చేయటానికి యంత్రాల్లో అవసరమైన మార్పులు చేయాలి. పత్తిపంటలో పరిశోధనలు జరిపించి అభివృద్ధితీసుకురావలసిన 'కాటన్ సెస్ కమిటీ' ఏమీ చేయలేదు. ఇండియా నుంచి తయారయిన గుడ్డనేతప్ప, ముడిపత్తి ఎగుమతులు పోకుండా చేయటమే మన ప్రధానలక్ష్యంగా వుండాలి.

చేనేత గుడ్డలు

గజానికి 4 అణాలు చొప్పున గుడ్డమీద వేసినపన్ను చేనేతగుడ్డల ఎగుమతికి బాధకంగా వుంటుంది. ఈపన్ను మిల్లు గుడ్డల ధరలో 100 కి 20 వంతులు ఉండగా, చేనేతగుడ్డలధరలో 30 వంతులు ఉన్నదని నాకు తెలియవచ్చినది.

ఆచార్య రంగాగారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు దీనివల్ల కలిగే నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే నివారించేందుకు ప్రయత్నించాలనీ, వచ్చే బడ్జెటులో అపని తప్పకుండా జరగాలనీ అన్నాడు. దేశంలో పండేపత్తిని అంతా మనమిల్లులు ఉపయోగించుకొనే శక్తి వచ్చేవరకూ, ముడిపత్తి ఎగుమతులపై నిర్బంధాలు వుండకూడదనీ, అది వ్యవసాయదార్లకు దెబ్బ అనీ ఆయన సూచించాడు.

టి. రామలింగంచెట్టియార్ చేనేత, మిల్లుగుడ్డలధరలను లిగిగి పరిశీలించవలెననీ, చేనేతధర మిల్లుగుడ్డ ధరకు దెట్టింపు వున్నదనీ, దానివల్ల చేనేతఅమ్మకం పడిపోతున్నదనీ అన్నాడు.

ఈపన్నులవల్ల సింహళానికి దక్షిణదేశాన్నుంచి వెళ్లే చేనేతలుంగీలు మొదలైన వాటి ఎగుమతి దెబ్బతినకుండా చూసుకోవాలనీ, అప్పుడే జపాన్, అమెరికాల పోటీ ఎక్కువయినదనీ ఎం. ఎస్. ఆనే (సింహళంలో ప్రభుత్వ మాజీప్రతినిధి) అన్నాడు. ఖండూభాయ్ దేశాయ్‌గారు ఎగుమతిపన్నుల్లో ఎక్కువభాగం చేనేత పరిశ్రమ, అభివృద్ధికి వినియోగించాలని కోరాడు.

రోహిణీకుమార్ చౌధురీ, లక్ష్మీనారాయణ్ సాహూలు మనదేశంలో గుడ్డ కరువువుండగా ఎగుమతులు చేయనీయటం భావ్యంకాదని అన్నారు. సిబన్‌లాల్ శాక్సేనా మాట్లాడుతూ బడ్జెట్లోవున్న 24 కోట్ల లోటును పూర్తి చేసేందుకు పన్నులు ఎక్కువగా వేయాలన్నాడు. డా. దేశముఖ్ కోఆపరేటివ్ మార్కెటింగ్ అమల్లో పెట్టాలని అన్నాడు.

ఆర్థిక మంత్రి జవాబు

ఆర్థిక మంత్రి ఈ విధంగా చర్చకు సమాధానం ఇచ్చాడు. "ఎగుమతి పన్ను ఉన్నా లేకపోయినా, నూలు, గుడ్డల ఎగుమతి కంట్రోలు చేయబడుతునే వున్నది. 1945 లో మన ఎగుమతి 60 కోట్ల గజాలు 1946 లో 40 కోట్లు, 1947 లో 30 కోట్ల గజాలు మాత్రమే. పత్తి పరిశోధనకై ఎక్సైజ్ మీద వచ్చిన ధనం వినియోగించబడుతున్నది ఇండియన్ సెంట్రల్ కాటన్ కమిటీవారు ఆ విషయంలో ప్రశంసనీయంగా కృషిచేస్తున్నారు.

చేనేత పరిశ్రమను పోషించాలనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పనిని సక్రమంగా నెరవేర్చగలరు. అవసరమైన ధనసహాయం కేంద్ర ప్రభుత్వం చేస్తుంది." శాసనసభ బిల్లును ఆమోదించింది.

విద్యుచ్ఛక్తి బిల్లు

విద్యుచ్ఛక్తిని సక్రమంగా ఉత్పత్తి చేయించి యథోచితంగా పరిశ్రమలకు సప్లయిచేసే విషయంపై విద్యుచ్ఛక్తి శాఖామంత్రి గాడ్గిల్‌గారు ఒకబిల్లును ప్రతిపాదించారు. ఈబిల్లు 1945 నాటికే తయారయింది. దానిని ప్రతిపాదిస్తూ ఆయన ఈ విధంగా ప్రసంగించాడు:

"పారిశ్రామికాభివృద్ధి అనేదానికి విద్యుచ్ఛక్తి మూలాధారం. కొబట్టి వివిధప్రాంతాల్లోనూ ఉన్నఉత్పత్తి కేంద్రాలను సమన్వయించి ఉత్పత్తి, వినియోగాలను సక్రమంగా ఉంచేట్లు చూడటం అత్యవసరం.

రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంఘాలు

రాష్ట్రాలలో ఉత్పత్తి కేంద్రాలను సమన్వయించి ఉత్పత్తిని పెంచేట్లు చూడటానికి వివిధ రాష్ట్రాలలోనూ రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంఘాలు (ప్రొవిన్షియల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్సు) ఏర్పరచబడతవి. మనదేశంలోఉన్న ప్రకృతి బలాన్నంతా ఉపయోగించుకుంటే ప్రతియింటికీ లైట్లూ, రేడియోలూ రాగలవు.

మధ్యమార్గం

ఈ పరిశ్రమనుకూడా జాతీయం చేయాలనే వాదనవున్నది. కాని ఏదైనా కాలక్రమేణా జరగాలనే అంశాన్ని మరవకూడదు. అందుచేత ప్రభుత్వం పరిశ్రమను పూర్తిగా జాతీయం చేయకుండా, కంట్రోలు మాత్రం చేసి మధ్యమార్గాన్ని అనుసరిస్తున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిదారులు అధికలాభాలు పొందకుండా నివారిస్తే ప్రస్తుతానికి చాలు. అదీకాక రాష్ట్రబోర్డులలో రాష్ట్రప్రభుత్వాలూ, రైతు, కార్మిక, పారిశ్రామిక వర్గాలందరకు ప్రాతినిధ్యం వుంటుంది. అచ్చగా యజమానుల చేతిలోనే పరిశ్రమ ఉండిపోదు."

ప్రధాన పరిశ్రమ లన్నిటినీ జాతీయం చేయాలనే కాంగ్రెసు నైఖరికి ఈ బిల్లు విరుద్ధంగా వున్నదని శాక్సేనా, సయ్యద్ కరీముద్దీన్, ప్రొ॥ కె. టి. షా, ఆర్. కె. సిధ్వాలు తీవ్రంగా వాదించారు. అన్ని పరిశ్రమలకూ మూలాధారమైన విద్యుచ్ఛక్తి, యజమానులచేతిలోనేవుంటే, దేశాభివృద్ధికి భంగకరమని వారు వాదించారు.

టి. టి. కృష్ణమాచారి, ఎస్. కె. పాటిల్‌గార్లు, ఈ బిల్లులో సూచించినమార్గం చాల ఉత్తమమైనదనీ, ఇందులో యజమానులకు లాంగిపోవటం ఏమీలేదనీ అన్నారు. ఈ బిల్లువల్ల రాష్ట్రప్రభుత్వాలకు, ఒక్కకలం గీటులో విద్యుచ్ఛక్తిని జాతీయంచేసే అవకాశం వచ్చినదనీ, ప్రొవిన్షియల్ బోర్డు వారికే పరిశ్రమ మీదపూర్తి అధికారంవుండటంవల్ల యజమానులు హాని ఏమీచేయలేరనీ, కృష్ణమాచారిగారు అన్నారు. త్వరపడి పరిశ్రమను జాతీయంచేయటం హానికరమని పాటిల్‌గారుఅంటూ, బొంబాయి కార్పొరేషన్ వారికి నగర విద్యుచ్ఛక్తిసంస్థను నడపటంలో వచ్చిన నష్టాన్ని ఉదహరించారు. దేశంలో సరైన వాతావరణం లేనిదే, ప్రజలు తమ బాధ్యతలను తెలుసుకొననిదే, తగిన టెక్నిషియన్లు లేనిదే, పరిశ్రమలను జాతీయం చేయటంవల్ల నష్టగాస్తుందని ఆయన అన్నాడు.

సోమవారం సమావేశంలోకూడాచర్చ సాగుతుంది.

మద్రాసు రేడియో

మంగళవారం, డిసెంబరు 9

మదరాసు 2: ఉదయం 7-0 స్వాగతం 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు. 7-50 టి. బలరామయ్య క్లారియోనెట్. 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు 8-30 యస్. ముత్తుమీనాక్షి. 9-0 ముగింపు.

మధ్యాహ్నం: 12-30 తమిళ కార్యక్రమం. 1-0 మహిళామండలి. (స్త్రీ సౌభాగ్య సోపానాలు, హింసాస్త్రీ ఆస్తి హక్కులచట్టం, ఆహారపదార్థాలు, దుంపలు. 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 రికార్డులు. 2-0 సారంగి. 2-5 తెలుగులో వార్తలు. 2-10 సారంగి. 2-15 హైస్కూళ్లకు. నవలాసాహిత్యం: రాజశేఖరచరిత్ర. 2-45 రికార్డులు. 3-0 ముగింపు.

సాయంకాలం: 4-10 ఎలిమెంటరీ స్కూళ్లకు. రోడ్డుమీద మర్యాద, భద్రత, శ్రద్ధ: కూపకం, హాంపీచరిత్ర. 4-30 రికార్డులు 5-0 ముగింపు.

సాయంకాలం: 5-30 టి. కె. రామమూర్తి వీణేలు. 6-0 ఇంగ్లీషులో వార్తలు. 6-10 పౌనిక ప్రకటనలు. 6-20 మళయాళంలో వార్తలు. 6-30 గ్రామస్థులకు. కాలసేమి వృత్తాంతం - కాలక్షేపం. విజ్ఞానప్రపంచం, శాస్త్రాలు చదివినట్టు, జానపదం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 త్రిలుపొంగిన జీవగడ్డ — రత్నపు గనులు. పి. పరసరామయ్యగారి ప్రసంగం. 7-45 శమ్మంగుడి శ్రీనివాసయ్యర్ గానం. 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 తమిళ నాటిక. 9-30 కేపటివిశేషాలు. (మదరాసు 1 లో బి. బి. సి. వార్తలు.) 9-40 మహాదేవయ్యర్. 10-0 నాగస్వరం రికార్డులు. 10-30 ముగింపు.

ఊబ్బసము

"చిత్రకోట్ అస్థమా రిమెడీస్" ఉబ్బసమును అక్కడికక్కడ హరించునవి. 27-12-47 పూర్తివరకు ఉచితముగా పంపబడును. కావలసిన ఇంగ్లీషులో వ్రాయండి

SHRI MAHATMA NAGA BABA,

Ayurved Ashram, P. O. CHITRAKOT, U.P.

కెయిజర్ - ఇ - హింద్ ఇన్‌స్యూరెన్సుకంపెనీ లి॥

హెడ్డాఫీసు: బొంబాయి.

ఆయేడు కాయేడు ప్రశంసనీయమైన అభివృద్ధి.

		1945	1946
అగ్ని కాకా మోటారు	ప్రీమియం రాబడి	రు. 15,00,000/-	రు. 21,00,000/-
జీవిత భీమా	చేరినది	రు. 43,16,500/-	రు. 77,00,000/-
	పూర్తిచేసినది	రు. 37,12,500/-	రు. 61,00 000/-

పూచికి, సర్వీసుకు మీకు యోగ్యమైన కంపెని. ఇన్‌స్యూర్ చేయడానికి సరిపైనది. ప్రాతినిధ్యం వహించుటకు లాభదాయకమైనది. మీకు కావలసిన వివరాలను వెంటనే తెలిపెదము.

మద్రాసు బ్రాంచి: 5, తంబుచెట్టివీధి, మద్రాసు 1.

ఆంధ్రా సబ్ ఆఫీసు:

గుంటూరు వారి బిల్డింగు:

టౌన్ హాల్ స్ట్రీట్, విశాఖపట్టణం.

ఆంధ్రదేశమునకు శిక్షకుడు:

ఎం. ఇ. రంగస్వామి.

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఏజన్సీస్, ఆంధ్రదేశ:

వి. రామచంద్రరావు

6/275, ఖాజీస్ట్రీట్, రాజమండ్రి.

భమిడిపాటి కామేశ్వరరావు రచనలు

11 సంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్కరూపాయి. వంశా ఇతరులవి నవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ షాపులలోదొరుకును. నరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

పనపేహాములు, పేహాపాదము, చుర్వము, తుదుపులు, చర్మవ్యాధులు. కుష్ఠు, పుండ్లదము, కీళ్ల నొప్పులు మొదలగు వ్యాధులను అందింపులలో అద్భుతమైనది. 2 దమ్మీలు బాటిలు. 20 తులముల డబ్బి రు. 2-0-0. పోస్టేజి ప్రత్యేకం.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేదపరిశోధనాలయం—పెరిగేపి, నెల్లూరుజిల్లా.

ఉన్మాదము, మూర్ఛలకు సిద్ధౌషధము

ఇది యంత్రముకాదు. నమ్మకముకాదు. మిక్కిలి అమోఘమైన ఔషధము. ఈ భయంకరవ్యాధిని తప్పక గుణపరచును. వారంరోజుల మోతాదుకు వ్రాయండి.

Kr. Badri Nath Singh,

Shubh Chintak Karyalaya,

CHITRAKOT, Dist, Banda, U. P.

రియో సమీపములోనుండు క్వీటుండీనా హోటల్‌లో..

నీలాదు మూర్ పర్వత ప్రదేశములో నుండు ఈ హోటలవద్దను నుతుకీయుగైక అతిథులుండదు పార్కర్ కంపు మిక్కిలి ఆకర్షణ కైనకలి పరుచుంటాయి.

ప్రపంచమందెల్లా మిక్కిలి ప్రియమైనదని నిరూపించబడినది...

పార్కర్ "51"



5/ వ్రాయుచుండగానే పిరా ఎండి పోవును!

పార్కర్ "51" యొక్క ఖ్యాతి వందేళ్లా ప్రాకినది. ప్రతి ఖండములోని ఆయా ప్రజలకు తుళలముయొక్క ఘనత తెలుసును. తుళలముకు పొందుట ఎంత కష్టం అనగా 21 దేశములలో దేశీయ నిపుణులక నిదర్శింపబడినది.

భాగసైన తుళలము తక్షణమే మిమ్ములను ఆకర్షించును. ప్రతియొక్క భాగము ఎట్టి తొందరలేక కాని యోగ్యతకు తగినట్టు జాగ్రతగా తయారుచేయబడినది.

మీయొక్క భాగములు లేదుపగటకు పిలుచేవయిన అది పనుచు చెడి, తొందరపెట్టుటకు అవసరము లేకుండ కాలిపోయిన పెట్టగానే ప్రాయుము.

మీయొక్కయాత పగిలిగాన పట్టుకొనుము. త్రిప్పు అవసరములేదు. తేలికగా చేయబడిన ఫిలర్ గొట్టములో కంటికగపడుట గమనింపబడినది.

వ్రాయుచుండగానే ఎంతు పార్కర్ "51" కినాలో తృప్తికరమైన వ్రాతకై తుళలము తయారుచేయబడినది. (ఇతర సాధారణ పిరాలను కూడా వాడవచ్చును) ఇప్పుడు గొప్ప డీలర్లందరిద్దర దొరకును. మిక్కిలి ప్రియమైన తుళలము తప్పక కొనుడు.

విల్లర ధరలు:

	కలము		పెన్సిలు
పార్కర్ "51" బంగారపుమూత	రూ. 63	రూ.	31-8
పార్కర్ "51" వెండిమూత	„ 53	„	21-0
పార్కర్ "51" లక్షలాయిమూత	„ 53	„	21-0
పార్కర్ వి. యస్. గోల్డ్	„ 45	„	21-0
పార్కర్ వి. యస్. లాక్షలాయిమ్	„ 37	„	16-14
పార్కర్ కుయిన్ వాక్యుమ్యాటిక్	„ 57	„	16-14
పార్కర్ డాలియన్ వాక్యుమ్యాటిక్	„ 32	„	15-9

ఫ్యాక్టరీ సేల్స్ ఇన్‌కార్పొరేటెడ్:

చార్జ్ & మేనేజర్ (ఇండియా) లిమిటెడ్

బొంబాయి - కలకత్తా - కరాచి

మదరాసు - లాహోరు - ఢిల్లీ

గ్యారంటీగా రిపేరీయు డిపార్టుమెంటులు!

బొంబాయి - కలకత్తా - కరాచి - మదరాసు.

ఎప్పుడూ అలిసిపోయినట్లు కనబడుతూండిన గుమాస్తా-

వాటర్ బరీస్ కాంపౌండ్ మిమ్ములను మిక్కిలి ఆరోగ్యంగా వుంచును.